# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 152, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం -14 - ఆగష్టు - 2025


## ఎస్సీ, ఎస్టీలకు ఆదాయ ఆధారిత రిజర్వేషన్లు.. పిల్ విచారణకు సుప్రీంకోర్టు ఓకే

ప్రభుత్వ ఉద్యోగ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం

రిజర్వ్‌డ్ వర్గాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలని పిటిషనర్ల వాదన

పిల్‌ను విచారణకు స్వీకరించిన జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం

ఈ పిల్‌పై తీవ్ర వ్యతిరేకత రావొచ్చని పిటిషనర్లకు కోర్టు సూచన







## ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ

కాళేశ్వరం ప్రాజెక్టు కింది జలాశయాలను నింపాలని విజ్ఞప్తి

రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్న మాజీ మంత్రి

జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వెల్లడి

ప్రభుత్వ అసమర్థత కారణంగా అంతర్జాతీయ స్థాయి ఎకో పార్క్

## పనులు నిలిచిపోయాయి




కొత్వాల్ గూడ ఎకో పార్క్ ఆలస్యంపై కేటీఆర్ ఫైర్

రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టిందని మండిపాటు

నిస్సహాయ ప్రభుత్వంలో నిస్సహాయ పాలన సాగుతోందని విమర్శ

# హైదరాబాద్‌లో హైడ్రా అప్రమత్తంగా ఉండాలి..

## టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలి



72 గంటలు హై అలర్ట్..

సీఎం రేవంత్ ఆదేశాలు

3 రోజులు ప్రభుత్వ ఉద్యోగుల సెలవులు రద్దు భారీ వర్షసూచన నేపథ్యంలో సీఎం ఆదేశాలు

స్కూళ్లు, కాలేజీలకు సెలవులపై కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలి..

ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చేలా చూడాలి

క్లౌడ్ బరస్ట్‌ను సైతం ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి.. ఎక్కడా ప్రాణ,ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదు

హెలికాప్టర్లు, అంబులెన్సులు,మందులు అందుబాటులో ఉంచాలి

హైదరాబాద్: రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది సెలవులను రద్దు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు అధికారులను ఆదేశించారు. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఆన్‌డ్యూటీలో ఉండాలన్నారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వరద ముంపు పరిస్థితుల్లో ట్రాఫిక్ సమస్యను నివారించడానికి శాంతిభద్రతల విభాగం పోలీసుల సేవలను కూడా వినియోగించుకోవాలని చెప్పారు. రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.

మిగతా..2లో

## నిండుకుండలా నాగార్జునసాగర్...




హైదరాబాద్: తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. దీంతో, శ్రీశైలం, నాగార్జునసాగర్ కు భారీగా వద నీరు చేరుతోంది. నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. సాగర్ ప్రాజెక్టులో మొత్తం 26 గేట్లు ఉండగా 24 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇక సాగర్ కు ఇన్ ఫ్లో 1,74,533 క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో 2,33,041 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 589.30 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా... ప్రస్తుతం 309.95 టీఎంసీలకు చేరుకుంది.

# అమెరికాతో వాణిజ్య పోరు... సెప్టెంబర్‌లో ట్రంప్‌తో మోదీ కీలక భేటీ?

వచ్చే నెలలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన

ఐరాస సర్వప్రతినిధి సభలో పాల్గొనే అవకాశం

అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం

భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం భారీ సుంకాలు

వాణిజ్య వివాదాల పరిష్కారంపై ఇరు దేశాల మధ్య చర్చలు



ఢిల్లీ: భారత్, అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు తీవ్ర ఉద్రిక్తంగా మారిన వేళ, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య కీలక సమావేశానికి రంగం సిద్ధమవుతోంది. మిగతా..2లో

# చంద్రబాబు జీవితానికి ఇదే చివరి ఎలక్షన్ కావొచ్చు

పులివెందులలో జరిగింది ఎన్నిక అంటారా?

ఒక్కో ఓటర్‌కు ఒక్కొరౌడీని దింపారు

పోలీసులు.. పచ్చ చొక్కా వేసుకోవాల్సిందే!

వైఎస్సార్‌సీపీ వాళ్లే లక్ష్యంగా..

చంద్రబాబుకి ఇదే హెచ్చరిక



తాడేపల్లి: ఏపీలో శాంతిభద్రతలు లేవనడానికి.. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా దాడులే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సాక్షాత్తూ కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపించడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు. ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది. రాష్ట్రంలో ఎలాంటి పరిస్తితులున్నాయో చెప్పడానికి పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ. పోలింగ్ బూత్ లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు లేరు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు బూత్ లలో లేకుండా చేసి రిగ్గింగ్ చేసుకున్నారు. పోలీసుల ప్రోద్భలంతో రిగ్గింగ్ చేసుకున్నారు. దేశంలో పోలింగ్ బూత్ ఏజెంట్లు లేకుండా ఎన్నికలు జరిగింది ఇక్కడే

**పులివెందులలో జరిగింది ఎన్నిక అంటారా?**

పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్. నకిలీ ఓటర్లను గుర్తించడం , అభ్యంతరాలను తెలియజేయడం , పోలింగే వివరాలను తెలుసుకోవడం వంటి బాధ్యతలుంటాయి. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఫామ్ - 12 ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల నుంచి ఫామ్ -12 ను పోలీసులు,టిడిపి వాళ్లు లాక్కున్నారు. పోలింగ్ ఏజెంట్లు లేకుండా ఎన్నిక జరగడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. ప్రజాస్వామ్యం ఇంతలా దిగజారిపోయిన పరిస్థితులు ఏపీలోనే చూస్తున్నాం. ఎన్నిక ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీల్ పై కూడా ఏజెంట్ సంతకం తీసుకుంటారు. ఇవన్నీ ఎన్నికలో జరిగాయా?. ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని మిగతా..2లో




## నిన్న అసీం మునీర్.. నేడు పాక్ ప్రధాని.. భారత్‌కు తీవ్ర హెచ్చరిక

- భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్
- తమ దేశానికి చెందిన ఒక్క నీటి చుక్కను కూడా శత్రువులు లాక్కోలేరని హెచ్చరిక
- భారత్ డ్యామ్‌లు కడితే కూల్చివేస్తామని ప్రకటించిన పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్
- పహల్గామ్ దాడి తర్వాత సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడమే కారణం
- పాక్ బెదిరింపులను 'అణు బ్లాక్‌మెయిల్'గా అభివర్ణించిన భారత విదేశాంగ శాఖ

తెలంగాణలో 4 రోజుల పాటు

# భారీ వర్షాలు...

## మంత్రి ఉత్తమ్ కీలక ఆదేశాలు

ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి

అన్ని విభాగాలకు సెలవులు రద్దు చేస్తున్నట్టు వెల్లడి

ప్రాజెక్టులు, ఆనకట్టలపై నిఘా పెంచాలని సూచన



హైదరాబాద్: తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని విభాగాలకు సెలవులు రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగతా..2లో

ఏపీలో రూ.4,600 కోట్లతో

# సెమీకండక్టర్ పరిశ్రమ

## ఏపీకి సెమీ కండక్టర్ పరిశ్రమ... పవన్ కల్యాణ్ స్పందన

కేంద్ర కేబినెట్ ఆమోదంపై పవన్ కల్యాణ్ హర్షం

ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో రూ.4,600 కోట్ల భారీ పెట్టుబడితో సెమీకండక్టర్ తయారీ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కీలక నిర్ణయంపై జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును రాష్ట్రానికి మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ రంగం ఎదుర్కొంటున్న సెమీకండక్టర్ల కొరతను ఒక అవకాశంగా మార్చుకుని, మిగతా..2లో

### ఎస్సీ, ఎస్టీలకు ఆదాయ ఆధారిత రిజర్వేషన్లు..

## పిల్ విచారణకు సుప్రీంకోర్టు ఓకే

ఢిల్లీ: ప్రభుత్వ ఉద్యోగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానంలో కీలక మార్పులు కోరుతూ దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఆయా వర్గాల్లోని అత్యంత నిరుపేదలకు మాత్రమే అందేలా ఆర్థిక ప్రాతిపదికను చేర్చాలని ఈ పిటిషన్‌లో కోరారు. ఈ వ్యాజ్యంపై స్పందించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం నిన్నఈ పిల్‌ను విచారణకు స్వీకరించింది. రామశంకర్ ప్రజాపతి, యమునా ప్రసాద్ అనే ఇద్దరు వ్యక్తులు దాఖలు చేసిన ఈ వ్యాజ్యంపై అక్టోబర్ 10వ తేదీలోగా తమ స్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిల్‌పై తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది సందీప్ సింగ్‌కు ధర్మాసనం సూచించడం గమనార్హం. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), ఇతర వెనుకబడిన తరగతులకు (ఓబీసీ) చెందిన పిటిషనర్లు తమ వ్యాజ్యంలో కీలక అంశాలను ప్రస్తావించారు. "గత 75 ఏళ్లుగా అమలవుతున్న రిజర్వేషన్ల వల్ల ఆయా వర్గాల్లోని కొద్దిమంది, ఆర్థికంగా మెరుగ్గా ఉన్నవారే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారు. దీనివల్ల నిజంగా సాయం అవసరమైన అత్యంత నిరుపేదలు అవకాశాలకు దూరంగా ఉండిపోతున్నారు" అని వారు వాదించారు. ప్రస్తుత రిజర్వేషన్ల విధానాన్ని రద్దు చేయాలని తాము కోరడం లేదని, దానిని మరింత మెరుగుపరిచి, అసలైన లక్ష్యం నెరవేరేలా చూడాలన్నదే తమ ఉద్దేశమని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లలో ఆదాయ పరిమితిని ఒక ప్రాతిపదికగా చేర్చడం ద్వారా, ఆయా వర్గాల్లోని నిరుపేదలకు ఉద్యోగ అవకాశాల్లో మొదటి ప్రాధాన్యం లభిస్తుందని వివరించారు. ఈ సంస్కరణ రాజ్యాంగంలోని 14, 15, 16 అధికరణాలను బలోపేతం చేస్తుందని వారు తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఏర్పాటు చేసిన రిజర్వేషన్ల ఫలాలు కింది స్థాయిలోని అర్హులకు చేరాలన్నదే తమ పిటిషన్ ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలను నింపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మిడ్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్ సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు పేర్కొన్నారు.

క్యూలో నిలిచిన రైతులు.. ఆగిన హరీశ్ రావు

హరీశ్ రావు సిద్దిపేట జిల్లాలోని రాఘవాపూర్‌లో పర్యటించారు. ఎరువుల కోసం రైతులు వరుసలో నిలుచొని ఉండటం చూసి ఆయన ఆగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటీపీ, ఒక బస్తా విధానం తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకోవడానికి కృత్రిమ కొరతను సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. ఎన్నికలు ఉన్నందున ఎరువులను బీహార్‌కు తరలిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు.

### ప్రభుత్వ అసమర్థత కారణంగా అంతర్జాతీయ స్థాయి

## ఎకో పార్క్ పనులు నిలిచిపోయాయి

హైదరాబాద్: హైదరాబాద్ కొత్వాల్ గూడ ఎకో పార్క్ ఆలస్యంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టి రాజకీయాలు, ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థత వల్లే కొత్వాల్ గూడ ఎకో పార్క్ పనులు నిలిచిపోయాయని అన్నారు. రెండేళ్ల క్రితమే ఎకో పార్క్ మెజార్టీ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. హైదరాబాదీల కోసం నిర్మించిన అంతర్జాతీయ పార్క్ ఇది అని కేటీఆర్ అన్నారు. ఈరోజు వరకు పార్క్ పనులు పూర్తి కాని పరిస్థితి నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. నగర ప్రతిష్ఠను పెంచే ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వ అశక్తత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిందని దుయ్యబట్టారు. నిస్సహాయ ప్రభుత్వ హయాంలో నిస్సహాయ పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని హిమాయత్ సాగర్ పక్కన 85 ఎకరాల్లో ఈ పార్క్ ను హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ పార్క్ లో పక్షిశాలను ఏర్పాటు చేసి... దాదాపు 1,500 రకాల పక్షులను సేకరించి ఇక్కడి వాతావరణానికి అలవాటు చేస్తున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ఒక రోజంతా అక్కడే గడిపేలా పలు అడ్వెంచరస్ గేమ్స్ ను కూడా రూపొందిస్తున్నారు. క్లైంబింగ్ వాల్, రోలర్ కోస్టర్, స్కై బ్రిడ్జ్, జాయింట్ స్వింగ్, హ్యూమన్ స్లింగ్ షాట్, జిప్ బైక్, 360 డిగ్రీల ఫ్లయింగ్ సైకిల్, రోప్ కోర్స్, బంగా ట్రంప్ లైన్ వంటివి ఇందులో ఏర్పాటు చేయనున్నారు.

### నిన్న అసీం మునీర్.. నేడు పాక్ ప్రధాని..

## భారత్‌కు తీవ్ర హెచ్చరిక

ఢిల్లీ: సింధు నదీ జలాల విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. తమ దేశానికి చెందిన ఒక్క నీటి చుక్కను కూడా శత్రువులు లాక్కోలేరని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా భారత్‌ను ఉద్దేశించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "మా నీటిని అడ్డుకుంటామని బెదిరిస్తే, ఒక్క చుక్కను కూడా మీరు తీసుకోలేరని గుర్తుంచుకోండి. అలాంటి ప్రయత్నం చేస్తే గట్టి గుణపాఠం చెబుతాం" అని వ్యాఖ్యానించారు. పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజైన ఏప్రిల్ 23న, 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. నీటి ప్రవాహాన్ని అడ్డుకునే ఏ ప్రయత్నాన్నైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని పాకిస్థాన్ పలుమార్లు స్పష్టం చేసింది. కేవలం ప్రధాని మాత్రమే కాకుండా, పాక్ సైన్యాధిపతి జనరల్ అసిమ్ మునీర్ కూడా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ప్రవాస పాకిస్థానీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ "భారత్ డ్యామ్ కట్టే వరకు వేచి చూస్తాం, కట్టిన తర్వాత దాన్ని నాశనం చేస్తాం. సింధు నది భారతీయుల కుటుంబ ఆస్తి కాదు" అని హెచ్చరించారు. పాక్ సైన్యాధిపతి వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ సోమవారం తీవ్రంగా స్పందించింది. పాకిస్థాన్ పదేపదే అణు బెదిరింపులకు పాల్పడటం వారి నైజమని, ఉగ్రవాద గ్రూపులతో అక్కడి సైన్యం కుమ్మక్కైందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. ఇటువంటి బెదిరింపులకు భారత్ తలొగ్గదని, దేశ భద్రత కోసం అన్ని చర్యలూ తీసుకుంటుందని స్పష్టం చేసింది. స్నేహపూర్వక దేశమైన అమెరికా గడ్డపై నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం విచారకరమని కూడా తెలిపింది. ఇదే అంశంపై పాక్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ నేత, నటుడు మిథున్ చక్రవర్తి ఘాటుగా బదులిచ్చారు. శాంతిని ప్రేమించే పాక్ ప్రజలతో తమకు ఎలాంటి విరోధం లేదని, కానీ అక్కడి ప్రభుత్వ పెద్దలకే తమ హెచ్చరిక అని ఆయన స్పష్టం చేశారు.

## అమెరికాతో వాణిజ్య పోరు... సెప్టెంబర్‌లో ట్రంప్‌తో మోదీ కీలక భేటీ?

మొదటి పేజి తరువాయి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య కీలక సమావేశానికి రంగం సిద్ధమవుతోంది. వచ్చే నెల (సెప్టెంబర్)లో న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఈ పర్యటన సందర్భంగా ట్రంప్‌తో ప్రత్యేకంగా భేటీ అయి, ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్యపరమైన సమస్యలపై చర్చించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని అధికార వర్గాల సమాచారం.

భగ్గుమంటున్న వాణిజ్య వివాదాలు

గతంలో మోదీ, ట్రంప్ మధ్య మంచి స్నేహబంధం ఉన్నప్పటికీ, ఇటీవల ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలతో సంబంధాలు కాస్త దెబ్బతిన్నాయి. భారత ఉత్పత్తులపై అమెరికా ఏకంగా 50 శాతం భారీ సుంకాలను (టారిఫ్‌లు) విధించడమే దీనికి ప్రధాన కారణం. వాణిజ్యపరమైన కారణాలతో 25 శాతం, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును కొనసాగిస్తున్నందుకు మరో 25 శాతం కలిపి ఈ సుంకాలను విధించారు. ఇందులో మొదటి విడత సుంకాలు ఈ నెల 7 నుంచి అమల్లోకి రాగా, మిగిలినవి ఆగస్టు 27 నుంచి వర్తింపజేయనున్నారు. ఈ గడువు సమీపిస్తుండటంతో, ఇరు దేశాల అధికారులు వాణిజ్య ఒప్పందంపై ముమ్మరంగా చర్చలు జరుపుతున్నారు.

రెండు ప్రధాన అడ్డంకులు

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి రెండు అంశాలు ప్రధాన అడ్డంకిగా మారాయి. తమ వ్యవసాయ, పాడి ఉత్పత్తులకు భారత మార్కెట్లను పూర్తిగా తెరవాలన్న అమెరికా డిమాండ్‌కు భారత్ సుముఖంగా లేదు. దీంతో ఒప్పందంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. మరోవైపు, ఉక్రెయిన్‌తో మూడేళ్లుగా యుద్ధం చేస్తున్న రష్యాకు ఆర్థికంగా మేలు చేకూర్చేలా భారత్ చమురు కొనుగోలు చేస్తోందని అమెరికా ఆరోపిస్తోంది. ఈ కొనుగోళ్లను తక్షణమే తగ్గించుకోవాలని తీవ్ర ఒత్తిడి తెస్తోంది.

ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభమయ్యే ఐరాస సమావేశాల సందర్భంగా జరిగే మోదీ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో పాటు ఇతర ప్రపంచ నేతలతో కూడా సమావేశమయ్యే అవకాశం ఉంది. ఆగస్టు 15న ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరగనున్న సమావేశాన్ని కూడా భారత్ నిశితంగా గమనిస్తోంది. వాణిజ్య చర్చల ఫలితాలు, అంతర్జాతీయ పరిణామాలపైనే మోదీ-ట్రంప్ భేటీ విజయం ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో హైడ్రా అప్రమత్తంగా ఉండాలి..



అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కాజ్‌వేలు, వంతెనలపై రాకపోకలు ఆపండి

'లోతట్టు కాజ్‌వేలు, ఉధృతంగా ప్రవహించే నదులు, వాగులు, వంకల వంతెనలపై నుంచి రాకపోకలు లేకుండా చూడాలి. పశువులు, గొర్రెలు, మేకల కాపర్లు తరచూ వాగుల్లో చిక్కుకుపోతున్నారు. వారిని అప్రమత్తం చేయాలి. ఎక్కడైనా ప్రమాదవశాత్తు చిక్కుకుంటే వారిని తక్షణమే బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేయాలి. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి. మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలి. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. గతంలో ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడింది. అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. మన దగ్గర 24 గంటల్లో 2 సెం.మీ వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి. కాబట్టి ఒకటి రెండు గంటల్లోనే 20, 30 సెంటీమీటర్ల వర్షం (క్లౌడ్ బరస్ట్) పడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి. అత్యధిక స్థాయిలో వర్షాలు పడే జిల్లాలు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలి. సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

నీటి విడుదలపై అలర్ట్ చేయాలి..

'అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్లు ఉండేలా చూసుకోవాలి. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో అవసరమైన మందులు ఉంచాలి. గర్భిణులను తక్షణమే తరలించేలా అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలి. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి. అవసరమైతే పాఠశాలలు, కళాశాలలకు సెలవు ఇవ్వడంపై జిల్లా కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలి. ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లోపై నీటిపారుదల శాఖ పూర్తి అవగాహనతో ఉండాలి. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలపై పూర్తి సమాచారం లోతట్టు ప్రాంతాల ప్రజలకు తెలియజేయాలి. చెరువులు, కుంటలు కట్టలు తెగే ప్రమాదం ఉన్నందున ముందు జాగ్రత్తలు తీసుకోవాలి..' అని రేవంత్ ఆదేశించారు.

జిల్లాలు కమాండ్ కంట్రోల్‌తో టచ్‌లో ఉండాలి..

'భారీ వర్షాల సమయంలో ప్రజలు బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. అన్ని జిల్లాలను కమాండ్ కంట్రోల్‌తో అనుసంధానం చేయాలి. వారికి ఎప్పటికప్పుడు అలర్ట్ సమాచారం ఇవ్వాలి. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌తో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా అందరూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలి. సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలి. మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయొద్దు. సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి..' అని సీఎం సూచించారు.

అన్ని విభాగాలూ సమన్వయంతో పని చేయాలి

'హైదరాబాద్‌లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలి. 24 గంటలూ అందుబాటులో ఉండాలి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు సమన్వయంతో పని చేయాలి. జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక సిబ్బంది.. ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలి. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి..' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# చంద్రబాబు జీవితానికి ఇదే చివరి ఎలక్షన్ కావొచ్చు



ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని ఎన్నికలు అంటారా?.. ఇదే తరహాలో ఎన్నికలు జరిపితే హాస్యాస్పదమే అవుతుంది. ఇంతటి దానికి ఎన్నికలు జరపడం దేనికి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇది వాళ్ల విధానం. ఒకప్పుడు బందిపోట్ల పేరు చెబితే వినిపించే చంబల్ లోయను మరిపించేలా చంద్రబాబు పులివెందుల ఎన్నిక జరిపారు. సాక్షాత్తూ పోలీసులు దగ్గరుండి ప్రోత్సహించారు. చంద్రబాబుకు ఇదే నా ఛాలెంజ్.. ప్రజలు మీకు ఓటు వేస్తారనే నమ్మకం ఉంటే ఎన్నికలను రద్దు చేయండి. కేంద్ర బలగాల సమక్షంలో ఎన్నిక జరపండి..

.. ప్రజాస్వామ్యంలో మీకు ఓట్లు వేసే అవకాశం లేదు. ప్రతీ బూత్ లో వెబ్ కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం మీకుందా?. ఎవరెవరు బయటి నుంచి వచ్చారు..ఎవరెవరు బూత్ లను ఆక్రమించుకున్నారో ఆధారాలిస్తా. అడ్డగోలు రాజకీయాలు చేసే వాళ్లను మోసగాడు అంటారు. ఏ ఎన్నిక జరిగినా ఆ ఊర్లో ప్రజలే అక్కడ ఓటేస్తారు ... గతంలోనూ అదే జరిగింది ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు పోలింగ్ బూత్ లను మార్చేశారు. పోలింగ్ బూత్ లు మార్చడం వల్ల నాలుగు వేల ఓట్ల పై ప్రభావం పడింది. పోలింగ్ బూత్ లకు వెళ్లకుండా దారిలోనే అడ్డుకున్నారు. పులివెందుల ఎన్నికలు ఆరు పంచాయతీల పరిధిలో జరిగాయి. ఈ ఆరు పంచాయతీల్లో 700 మంది పోలీసులను పెట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ నేతలు,కార్యకర్తలు ఈ గ్రామాల్లో పాగా వేశారు. పోలీసులే వారిని ప్రోత్సహించారు.

ఒక్కో ఓటర్‌కు ఒక్కోరౌడీని దింపారు

పోలీసులు పచ్చ చొక్కాలేసుకున్నారు. ప్రతీ బూత్ లో 400 లకు పైగా టీడీపీ రౌడీలు తిష్ట వేశారు. ఒక్కో ఓటరుకి ఒక్కో రౌడీని పెట్టారు. మంత్రి సవిత మనుషులు ఎర్రబల్లిలో తిష్ట వేశారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి , ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మనుషులు పోలింగ్ బూత్ లలో తిష్టవేశారు. బిటెక్ రవి పులివెందుల రూరల్ ఓటరు కాదు. కానీ కనంపల్లిలో తిష్టవేసి దౌర్జన్యం చేశాడు. ఓట్లు వేసేందుకు వెళ్లిన వారిని కొట్టి..వారి స్లిప్పులను లాగేసుకున్నారు. ఆ స్లిప్పులతో వాళ్లు ఓట్లేసుకున్నారు. టిడిపికి ఓటేసేవాడైతేనే పోలింగ్ కేంద్రంలోకి వెళ్లనిచ్చారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సమక్షంలోనే దొంగ ఓట్లు వేశారు. జమ్మలమడుగు నుంచి వచ్చిన టిడిపి నేతలు పులివెందులలో ఓట్లేశారు. ఇవాళ జరిగే రీపోలింగ్ లో కూడా దొంగఓట్లు వేశారు. అన్యాయమని ప్రశ్నిస్తే పోలీసులు తరిమితరిమి కొట్టారు. మహిళ ఏజెంట్లను కూడా ఇబ్బంది పెట్టారు. టీడీపీ వాళ్లు వందల మంది ఒకేచోట ఉన్నా.. షామియానాలు వేశారు.

పోలీసులు.. పచ్చ చొక్కా వేసుకోవాల్సిందే!

ఏరికోరి పోలీసులను నియమించుకున్నారు. పచ్చచొక్కాలు వేసుకుని పోలీసులు టిడిపికి పనిచేశారు. డీఐజీ కోయ ప్రవీణ్ .. టీడీపీ మాజీ ఎంపీ సమీప బంధువు. పచ్చ చొక్కా వేసుకున్న డిఐజి కోయ ప్రవీణ్ పర్యవేక్షలో ఈ ఎన్నిక జరిపారు. చంద్రబాబు మాట వినకపోతే డిజి స్థాయి అధికారులైనా ఇబ్బంది పడాల్సిందే. పీఎస్.ఆర్ ఆంజనేయులు,సునీల్ కుమార్,విశాల్ గున్నీల పై కేసులు పెట్టారు ..కొందరిని అరెస్ట్ చేశారు. ఈ డీఐజీ మాఫియా రింగ్ లీడర్. బెల్ట్ షాపుల కలెక్షన్ల నుంచి పర్మిట్ రూమ్ లు , ఇసుక,మట్టి,క్వార్ట్జ్, సిలికా, పేకాట శిభిరాలకు అనుమతి వరకూ అంతా డిఐజినే చూసుకుంటున్నాడు. ఈ కలెక్షన్లలో వాటాలను చంద్రబాబు,చినబాబు,ఎమ్మెల్యేలకు పంచుతున్నాడు. ఇలాంటి డీఐజీ పర్యవేక్షణలో ఎన్నికలు జరిపించారు

వైఎస్సార్‌సీపీ వాళ్లే లక్ష్యంగా..

ఉదయం 4 గంటల నుంచే టిడిపి వాళ్లు పోలింగ్ బూత్ లను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పులివెందుల టౌన్ లో ఉన్న అవినాష్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చిన టిడిపి నేతలు రెచ్చిపోయారు. మొట్నుతలపల్లిలో పోలింగ్ బూత్ లకు 2 కిలోమీటర్ల దూరంలోనే ఓటర్లను అడ్డుకున్నారు. ఎర్రబల్లి గ్రామంలో బూత్ లోనికి రాకుండా అడ్డుకున్నారని ఓటర్లే చెబుతున్నారు. కనంపల్లి సర్పంచ్ రామాంజనేయులు ఇంటికి వెళ్లి పోలీసులు గన్ తో బెదిరించారు ఎర్రబల్లిలో రిగ్గింగ్ చేయడానికి వచ్చిన టిడిపి వాళ్లకు పోలీసులే స్వాగతం పలికారు. కనంపల్లిలో పోలింగ్ బూత్ లకు ఏజెంట్లు వెళ్లకుండా బీటెక్ రవి తమ్ముడు భరత్ అడ్డుకున్నాడు. ఓటు వేయనివ్వండని ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకోవాల్సి వచ్చింది. కనంపల్లి ఓటర్లు ఓటు వేయలేకపోయామని ఆవేదన చెందారు. పులివెందుల జడ్పీటీసి అభ్యర్థి హేమంత్‌ను ఇంటి నుంచి కూడా బయటికి రానివ్వలేదు. భూపేష్ రెడ్డి పీఏ సుదర్శన్ రెడ్డికి పులివెందులలో పనేంటి?. పులివెందుల రూరల్ లో ఎన్నికలు జరుగుతుంటే టౌన్ లో ఉన్న అవినాష్ రెడ్డి ఆఫీస్ కు వెళ్లి డిఐజి హడావిడి చేశాడు. పులివెందులలో డీఎస్పీ "కాల్చిపడేస్తా నాకొడకా" అని వైఎస్సార్‌సీపీ వాళ్లను బెదిరించాడు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఒంటిమిట్టలో పోలింగ్ బూత్ లో రౌడీయిజం చేశాడు. రాయచోటి ఎమ్మెల్యే,మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఒంటిమిట్టలో ఏం పని?

### చంద్రబాబుకి ఇదే హెచ్చరిక

ప్రజలు ఓటేస్తారనే నమ్మకం నీకుంటే ఎందుకు ఇలాంటి పనులు చేయడం చంద్రబాబు. ప్రజలు నీకు ఓటు వేయరనే ఇలా దిగజారిపోయావు?. గతంలో నంద్యాల ఉప ఎన్నికల్లో కూడా ఇలానే చేశాడు. నంద్యాలలో గెలిచి సంకలు గుద్దుకున్నాడు. ఏడాదిలోనే నంద్యాలలో గెలిచాం. రాష్ట్రవ్యాప్తంగా టిడిపిని భూ స్థాపితం చేశాం. కళ్లుమూసి తెరిచేలోగా ఏడాదిన్నర గడిచిపోయింది. మరో మూడున్నరేళ్లు కూడా అలానే గడిచిపోతుంది. ప్రజాస్వామ్యం చేజారిపోతే నక్సలిజం పుడుతుంది. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలి జరిగిన రెండు ఎన్నికలను రద్దు చేయండి. చంద్రబాబు తప్పుడు పునాదులకు బీజం వేస్తున్నారు. రేపు ఇదే మీకు చుట్టుకుంటుంది. చంద్రబాబు జీవితానికి ఇదే చివరి ఎన్నిక కావొచ్చు. కృష్ణారామా.. అనుకుంటూ ఇప్పటికైనా మార్పు తెచ్చుకో.

## తెలంగాణలో 4 రోజుల పాటు భారీ వర్షాలు...

మొదటి పేజి తరువాయి



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులు, ఆనకట్టలు, కాలువలతో పాటు చెరువులపై నిఘా పెంచాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడైనా విపత్తు సూచన కనిపిస్తే వెంటనే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో పాటు అన్ని విభాగాల అధికారులతో ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని చెప్పారు. ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆయన నీటిపారుదల శాఖ చీఫ్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ జీవన్ పాటిల్, జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్, ఈఎన్సీ అంజాద్ హుస్సేన్ లతో పాటు జిల్లాల సీఈలకు ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణ అంతటికీ రెడ్ అలర్ట్ జారీ

భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం నేడు తెలంగాణ అంతటికీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ మేరకు వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న ప్రకటించారు. ఖమ్మం, భద్రాద్రి, మెదక్, వికారాబాద్, భూపాలపల్లి, ములుగు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే కామారెడ్డి, జనగామ, కుమురం భీం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్ధిపేట, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రేపు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడొచ్చని నాగరత్న చెప్పారు.

## ఏపీలో రూ.4,600 కోట్లతో సెమీకండక్టర్ పరిశ్రమ



మొదటి పేజి తరువాయి

సెమీకండక్టర్ల కొరతను ఒక అవకాశంగా మార్చుకుని, భారతదేశంలో దేశీయ తయారీని ప్రోత్సహించడం అభినందనీయమని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు చేయడం రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి గణనీయంగా పుంజుకుంటుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా, ఈ పరిశ్రమ ఏర్పాటుతో రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం ఉద్యోగాల కల్పనే కాకుండా, ఎగుమతులను ప్రోత్సహించడానికి, తద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని సాధించడానికి ఈ యూనిట్ ఎంతగానో దోహదపడుతుందని తన ప్రకటనలో వివరించారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఏపీలోనే భారీ ఓట్ల చోరీ.. అయినా రాహుల్ గాంధీ మాట్లాడరేం?

తాడేపల్లి: ఓట్ చోరీ వ్యవహారంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సూటి ప్రశ్నను సంధించారు. దేశంలో అత్యధికంగా ఓట్ల గోల్‌మాల్ జరిగింది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లోనేనని.. అలాంటిది రాహుల్ గాంధీ ఏపీ గురించి ఎక్కడా ఎందుకు ప్రస్తావించడం లేదని ప్రశ్నించారాయన. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో పులివెందుల, ఒంటిమిట్ట అక్రమ ఎన్నికలపై వైఎస్ జగన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంలో ఓట్ల దొంగతనం వ్యవహారంపై ఇండియా కూటమికు మద్దతు గురించి జగన్‌కు మీడియా నుంచి ప్రశ్న ఎదురైంది. దానికి ఆయన స్పందిస్తూ.. గతేడాది ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగకముందు.. జరిగిన తర్వాత ఉన్న ప్రకటించిన ఓట్లకు.. లెక్కించిన ఓట్ల సంఖ్యకు సమారు 12.5శాతం వ్యత్యాసం ఉంది. ఆ మొత్తం 48లక్షల ఓట్లు. అంటే దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఏపీలో అత్యధికంగా ఓట్ల చోరీ జరిగింది. మరి ఓట్ల చోరీ గురించి అవకతవకలు జరిగాయని అంటున్న రాహుల్ గాంధీ.. దీని గురించి ఎందుకు మాట్లాడడం లేదు. ఎందుకు?.. ఎందుకంటే.. రేవంత్ ద్వారా చంద్రబాబు కాంగ్రెస్ అధిష్టానంతో టచ్‌లో ఉన్నారు. చంద్రబాబుతో రాహుల్ గాంధీ హాట్‌లైన్‌లో టచ్‌లో ఉన్నారు. అందుకే చంద్రబాబు గురించి ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణికం ఠాకూర్ ఒక్క కామెంట్ కూడా ఎందుకు చేయరు?. ఏపీలో ఎన్నో స్కాంలు జరుగుతున్నాయి. వాటిని కాంగ్రెస్ ఎందుకు ప్రశ్నించదు అని వైఎస్ జగన్ అన్నారు. ఇదే విషయాన్ని ప్రెస్‌మీట్ అనంతరం జాతీయ మీడియా చానెల్‌తో మాట్లాడుతూ జగన్ వివరించారు. ఓట్ల గోల్‌మాల్‌పై మేం గతంలో కోర్టుకు వెళ్లాం. ప్రత్యేకించి ఒంగోలు ఓటింగ్ విషయంలో న్యాయ పోరాటం చేశాం అనే సంగతిని జగన్ గుర్తుచేశారు. అలాగే.. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 2013 నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, నాలుగోసారి అదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారని, ఓటమి పాలైన అరవింద్ కేజ్రీవాల్ గురించి ఎందుకు మాట్లాడడం లేదు? అని రాహుల్ గాంధీని వైఎస్ జగన్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో, అలాగే ఆ తర్వాత జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఓట్ల చోరీ జరిగిందని, ఇందుకు బీజేపీకి ఈసీ సహకరించిందని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలకు దిగిన సంగతి తెలిసిందే. ఇది కేవలం ఎన్నికల కుంభకోణం మాత్రమే కాదని.. ప్రజాస్వామ్యానికి జరిగిన అతిపెద్ద ద్రోహం అంటూ పోరాటానికి సిద్ధమంటూ ప్రకటించారాయన.

### భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి: సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 35 గేట్లు ఎత్తి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక....




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వారు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు... ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ శ్రీ.వి. శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి (రిటైర్డ్ జడ్జి ) జీవి మధు కుమార్ స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బద్వేల్ నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాలో చేర్చాలని ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

### బద్వేల్ ప్రజాసంఘాల డిమాండ్



బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం రిపోర్టర్ నాగేంద్ర (శుభోదయం న్యూస్): బద్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చేయడం మాని అక్కడ కలుపుతాం ఇక్కడ కలుపుతాం అని ప్రజలను కన్ఫ్యూజన్ చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని ప్రజాసంఘాల నాయకులు కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. బుధవారం నాడు పట్టణంలోని అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర కేవీపీస్ జిల్లా కార్యదర్శి బండి జకరయ్య, డిహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగె వెంకటరమణ,పార్స్ రాష్ట్ర అధికార ప్రతినిధి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు కేశవయ్య, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం అన్నమయ్య జిల్లాలో కలిపి ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, బద్వేల్ నియోజకవర్గం చైతన్యవంతమైందని ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని, నియోజకవర్గంలో అభివృద్ధి కోసం కార్యాచరణ చేయాలి తప్ప ప్రజలను కన్ఫ్యూజన్ చేసే ఆలోచన మంచి పద్ధతి కాదని, నియోజవర్గంలో పనులు లేక అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని దీని అభివృద్ధికి కార్యాచరణ చేయాలి తప్ప నియోజకవర్గాన్ని మారుస్తాము అని అనడం కూటమి ప్రభుత్వానికి తగదని వారన్నారు. నియోజవర్గాన్ని మార్చి ఆలోచనను ఆపుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు శికామణి, దళిత నాయకులు ఓ ఎస్వి ప్రసాద్, ఎన్ ప్రసాద్ నడిబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్యం కూని అయింది

### వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం ప్రతినిధి రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ): కడప జిల్లాలో జరిగిన జెడ్పిటిసి ఎలక్షన్లలో పులివెందుల .ఒంటిమిట్ట. జడ్పిటిసి నిన్న జరిగిన ఎలక్షన్ ఏ. నిదర్శనమని ప్రజాసామాన్ని కాపాడవలసిన పోలీసులే. డీ.జీ.పీ. ప్రవీణ్ గారి ఆధ్వర్యంలో ఈ విధంగా జరగడం చాలా దారుణమని. ఎంపీ అవినాష్ రెడ్డి గారిని బలవంతంగా అరెస్టు చేసి తీసుకుపోవడం వైసీపీ నాయకులను చాలామందిని అరెస్ట్ చేయడం. నల్గొండ పల్లి. నల్లపురెడ్డిపల్లి. ఎర్రబెల్లి. వైసీపీకి బలమున్న గ్రామాలను బూతులు నాలుగు కిలోమీటర్ల దూరంలోకి మార్చడం. జమ్మలమడుగు. ప్రొద్దుటూరు. కమలాపురం. కడప నియోజకవర్గం.నుండి వేలాదిమంది తెలుగుదేశం కార్యకర్తలను. గుండాలను వారిని గ్రామాల్లో దించి ఓటర్లను భయభ్రాంతులు చేయడం. ఏజెంట్ ఫారా బలవంతంగా లాక్కోవడం ఓటర్ స్లిప్పులను బలవంతంగా తీసుకోవడం . ఓటర్లు కాకుండా బయట నుంచి వచ్చిన వేలాదిమందితో ఓట్లు వేయించడం ఇదంతా మీడియా ద్వారా వారి గ్రామస్తులు కాదని రుజువైందని. ఒక మంత్రిగా పనిచేస్తున్న రాంప్రసాద్ రెడ్డి గారు.అతను తన వెంట వందలాది మందిని వెంటపెట్టుకొని ఒంటిమిట్ట మండలంలో వైసిపి ఏజెంట్లను బూతుల నుండి బయటికి లాగి కొట్టడం రీడింగ్ చేయడం జరిగిందని ఇది మీడియా ద్వారా బయటికి వచ్చిందని. ఎలక్షన్ కమిషన్ కళ్ళు లేని కబోదిగా చూస్తూ ఊరుకుండడం. ఇదంతా అధికార పార్టీ కూటమి నాయకుల పని అని ప్రజలకు అర్థమవుతుంది. ఎలక్షన్లకు వారం ముందు నుండి వైసిపి నాయకులపై దాడులు చేయడం వారిని కొట్టడం మళ్లీ వారే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టడం చూస్తుంటే ఇది ఒక ప్రజాస్వామ్యమా. రాక్షస పాలన. అని జాతీయస్థాయిలో. అంతర్జాతీయ స్థాయిలో. జాతీయ మీడియాలు కూడా గమనిస్తున్నాయి. ఈ ఎన్నిక కూటమి ప్రభుత్వానికి. ఒక గుణపాఠంగా మారుతుందని. న్యాయ వ్యవస్థ పైన ప్రజలకు నమ్మకం ఉంది కాబట్టే వైసిపి వారిపై పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసులను నమోదు చేయొద్దు అరెస్టు చేయొద్దని హైకోర్టు నిన్నటి రోజు తెలియజేయడం జరిగిందని. ఈ సంఘటనపై మా పార్టీ హైకోర్టు వారికి అన్ని వివరించి తెలియజేయడం జరుగుతుందని. కావున ఈ ఎన్నికలు చెల్లవు అని మేధావులు కూడా చెప్తున్నారని అని ఆయన అన్నారు.

## పిఏసీఎస్ నూతన చైర్మన్ కోసూరు నాగమల్లేశ్వరరావు






అవనిగడ్డ, (శుభోదయం న్యూస్) : సహకార సంఘ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని పిఏసిఎస్ నూతన చైర్మన్ కోసూరు నాగమల్లేశ్వరరావు అన్నారు. మోపిదేవి మండలం కోసూరు వారిపాలెం వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రీ సభ్య కమిటీ సభ్యులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శి వన్నెం రెడ్డి నాగరాజు ఆధ్వర్యంలో చైర్మన్గా కోసూరు. నాగమల్లేశ్వరరావు. సభ్యులుగా గోరిపర్తి .పిచ్చే శ్వరరావు. బడే. నాగ బసవయ్య బాధ్యతలు చేపట్టారు.

## తాటాకుతో చేసిన హస్తకళా ఉత్పత్తులను పరిశీలించిన.... కలెక్టర్ వెట్రిసెల్వి, జెసి ధాత్రిరెడ్డి



ఏలూరు జిల్లా...ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): తాటాకుతో చేసిన అల్లికలు బొమ్మలు బళ. త్వరలో మహిళలకు తాటాకు అల్లికలతో కూడిన హస్తకళ నైపుణ్య శిక్షణ. ఏలూరు, డ్వాక్రా మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఈనెల 18 నుంచి తాటిఆకులతో హస్తకళా నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో కొంతమంది మహిళలు తాటాకుతో తయారుచేసిన పలు హస్తకళ ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో చింతలపూడి, లింగపాలెం మండలాల్లోని స్వయం సహాయక సంఘ మహిళలకు జీవనోపాధి మెరుగుపరిచే కార్యక్రమంలో భాగంగా తాటాకులతో అల్లికల ద్వారా పూల బుట్టలు, టోపీలు, దండలు, పూల బొకేలు , ఇతర బొమ్మలు తయారు చేసే హస్త కళాకారులకు చింతలపూడిలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణా అనంతరం వారు తయారు చేసిన వస్తువులకు ఆన్లైన్ ద్వారా మార్కెటింగ్ కల్పించటం , వారు తయారు చేసిన తయారుచేసిన వస్తువులను డిఆర్డిఏ ద్వారా నిర్వహించే ఎగ్జిబిషన్స్ కి పంపించి ఆ ఉత్పత్తులకు మరింత ఆధరణ, గిరాకీ కలిగేలా చేయడం జరుగుతుందన్నారు. తయారీదారులకు అవసరమైన బ్యాంకు , ఇతర ఋణ సదుపాయం కల్పించటం మొదలగు అంశాలపై ఈరోజు తమను కలిసిన డ్వాక్రా మహిళలతో కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు తదితరులు ఉన్నారు.

# ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ కావాలా

### ఫోన్ లో ఈజీగా ఇలా అప్లయ్ చేసుకోవచ్చు..




ఏపీ స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్): నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆగస్టు 15 నుండి ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ ప్రారంభించనుంది. దింతో ఇక జాతీయ రహదారులపై ప్రయాణాలు మరింత సౌకర్యంగా మారుతాయి. ఈ పాస్ తో ప్రతిసారి ఫాస్ట్ ట్యాగ్ రీఛార్జ్లు లేదా పదేపదే టోల్ చార్జీలు కట్టాల్సిన అవసరం ఉండదు. అలాగే జాతీయ రహదారులపై సాఫీగా ప్రయాణించొచ్చు.

ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ :

ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ అనేది భారత ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన టోల్ పాస్, ఈ పాస్ ఎక్కువగా హైవే పై ప్రయాణించే వారికి ప్రయాణ సమయంలో ఇబ్బంది లేకుండా చేస్తుంది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించిన ఈ పాస్ కార్లు, జీపులు, వ్యాన్లు వంటి ప్రైవేట్/సొంత వాహనాలు 200 వరకు టోల్ క్రాసింగ్లు లేదా ఒక ఏడాదికి మొత్తంగా రూ. 3,000 ఒకేసారి కట్టాల్సి ఉంటుంది. అంటే ఏడాదికి రూ.3,000తో 200 సార్లు టోల్ గేట్స్ వద్ద ఫ్రీగా దాటొచ్చు. ఈ పాస్ టోల్ గేట్స్ దగ్గర క్యూలో ఉండడం, ట్రాఫిక్ రద్దీ, ప్రయాణికుల టైం వెస్ట్ కాకుండా ఉండడానికి రూపొందించారు.

అయితే ఇప్పటికే ఫాస్ట్ట్యాగ్ ఉన్నవారు కొత్త ఫాస్ట్ట్యాగ్ కొనాల్సిన అవసరం లేదని రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

ఫాస్టాగ్ ఏడాది పాస్ ఎలా పనిచేస్తుంది:

ఈ ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ రహదారులు ఇంకా జాతీయ ఎక్స్ప్రెస్వేలు లోని అన్ని టోల్ ప్లాజాలలో పనిచేస్తుంది. రాష్ట్ర రహదారులు లేదా మున్సిపల్ టోల్ రోడ్లపై కూడా మీ ఫాస్టాగ్ పనిచేస్తుంది అలాగే టోల్ ఛార్జీలు ఎప్పటిలాగే వర్తిస్తాయి. పాస్ వాలిడిటీ అయిపోయే వరకు ఏదైనా జాతీయ రహదారి లేదా ఎక్స్ప్రెస్వేపై ఇబ్బందులు లేకుండా ప్రయాణించొచ్చు. వాలిడిటీ ముగిసిన తర్వాత ప్రస్తుత ఫాస్ట్ట్యాగ్ సిస్టంలాగే రీఛార్జ్ చేసుకోవచ్చు. ఒక ఏడాదిలోపు 200-ట్రిప్లు దాటితే పాస్ను మళ్ళీ రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది.

ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ ఎలా తీసుకోవాలి :

ఫాస్టాగ్ ఏడాది పాస్ అనేది డిజిటల్ గా తీసుకోవచ్చు. దీని కోసం ఆన్లైన్లో ఎలా రిజిస్టర్ చేసుకోవాలంటే

- మొదట రాజమార్గ్ యాత్ర యాప్ను డౌన్లోడ్ చేసుకోండి లేదా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అఫీషియల్ వెబ్సైట్ ఓపెన్ చేయండి. - ఇప్పుడు మీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్ వివరాలను ఎంటర్ చేయండి. - మీ ప్రస్తుత ఫాస్టాగ్ యాక్టివ్గా, వాలిడిటీ ఉండేలా అలాగే బ్లాక్లిస్ట్ లేకుండా చూసుకోవాలి. ఇప్పుడు రూ. 3,000 ఛార్జ్ ఆన్లైన్ ద్వారా చెల్లించండి. - చెల్లించిన తర్వాత, మీ ఏడాది పాస్ మీ ప్రస్తుత ఫాస్టాగ్ కి లింక్ అవుతుంది.

## ట్రాక్టర్ నడిపి సందడి చేసిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్



ఏలూరు జిల్లా...ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): లింగపాలెంలో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ అన్నదాతకు అండగా కూటమి పాలన అంటున్న: ఎమ్మెల్యే రోషన్ కుమార్. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి లింగపాలెం నుంచి భారీ ట్రాక్టర్ ర్యాలీ తో ధర్మాజీ గూడెం వరకు ర్యాలీ నిర్వహించిన రోషన్ కుమార్. బిధర్మాజీగూడెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజీవన్ విగ్రహాలకు. నివాళులర్పించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్. అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో లింగపాలెం నుండి ధర్మాజీ గూడెం వరకు లో రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.సుమారు 200 ట్రాక్టర్లతో లింగపాలెం లోని హెడ్ క్వార్టర్స్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుంచి ర్యాలీ ప్రారంభించారు చంద్రన్న పవన్ అన్న నరేంద్ర మోడీ సుఖీభవ' అంటూ ట్రాక్టర్ల ర్యాలీపై హోరెత్తించారు. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ.. 'వైసీపీ పాలనలో రైతులు అడుగడునా దగా పడ్డారు. అన్నదాతకు ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబునాయుడు ధాన్యం కొనుగోలు సమయంలో 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత స్త్రీ బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు గ్రామ టిడిపి అధ్యక్షులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేసిన రైతులందరికీ పేరుపేరునా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## సాధారణ బదిలీలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలి



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్): అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని జి సి టి ఎ, జి సి జి టి ఎ, జెఎసి రాష్ట్ర పిలుపుమేరకు ఏలూరు జిల్లా,చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బుధవారం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని శాఖల ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి అయినప్పటికీ డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీలు ప్రభుత్వం చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చేయడం వలన సుదూర ప్రాంతాలలో ఉన్న అధ్యాపకులు బదిలీలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. అదేవిధంగా జీవో నెంబర్ 42 ను వెంటనే రద్దు చేయాలని, రీడిజిగ్నేషన్ ఫైల్ ను ఆమోదించి వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ ఎన్. జె. కే. నరేంద్రకుమార్, డా. బి. మదన్మోహన్ రావు, శ్రీమతి కే. రత్నకుమారి, శ్రీమతి జి. జీవన మౌనిక మరియు ఏలూరు జిల్లా జి సి టి ఎ మహిళా కార్యదర్శి శ్రీమతి డి. విన్నీ తేజ పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం...

### అమలు పరిస్థితులు, పనుల పురోగతిపై సమీక్ష సమావేశం



ఏలూరు జిల్లా ప్రతినిది - ప్రసాద్ (శుభోదయం న్యూస్): మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం.అమలు పరిస్థితులు, పనుల పురోగతిపై సమీక్ష సమావేశం ఏలూరు జిల్లా. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బర్రింకలపాడులో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పురోగతిపై డ్వామా ఏపీడీ, పంచాయతీరాజ్ డిఇ, ఏఈలతో పాటు సంబంధిత విభాగాధికారులు తో చర్చ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు.పథకం క్రింద జరుగుతున్న పనుల నాణ్యత, పనుల పూర్తి వేగం, కార్మికులకు సమయానికి కూలి చెల్లింపు వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించారు. పథకం ద్వారా ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి కల్పించేందుకు, అవసరమైన చోట కొత్త పనులు ప్రారంభించేందుకు, పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే.పథకం అమలులో పారదర్శకత పాటించాలని, గ్రామస్థాయిలో లబ్ధిదారుల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే, వర్షాకాలం కారణంగా నిలిచిపోయిన పనులను పరిస్థితులు అనుకూలంగా ఉన్న వెంటనే పునఃప్రారంభించాలని సూచించారు. సమావేశంలో మండలాల వారీగా పనుల వివరాలు సమీక్షించబడి, పథకం సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడింది.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

ఏలూరు జిల్లా...ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఈరోజు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం కట్టపొదలవారిగూడెం గ్రామంలో రజక సంఘం సమావేశం నిర్వహించఆడం జరిగింది ఈ సమావేశం లో ఏపీ ఎమ్ ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చాట పర్తి పోసి బాబు మాట్లాడుతూ 18 రాష్ట్రాలలో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారని ఆ హామీని నెరవేర్చాలని రజకులు అందరూ ఐకమత్యం తో హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఇదే సందర్భంలో గ్రామ రజక సంఘం అధ్యక్షుడు గా బండి రాములు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా రజక సంఘం నాయకులు లింగాల సత్యనారాయణ తడిమల్ల శ్రీను మోటమర్రి నాగేశ్వరరావు మోటమర్రి శ్రీను బండి సూర్యచంద్రం బండి రమేష్ కూచింపూడి దుర్గారావు కూచింపూడి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం...



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ వారి ఆదేశానుసారం ది .12/8/2025 న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ వైద్య సిబ్బంది సహకారంతో 19 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఆరోగ్యంగా ఉంటేనే అన్ని పనులు సక్రమంగా చేసుకోగలరని, విద్యలో రాణించగలరని హితవు పలికారు. ఎర్రగుంటపల్లి పీహెచ్సీ నుండి సి.హెచ్.ఓ దిలీప్ కుమార్ గారు మాట్లాడుతూ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు మరియు అధ్యాపకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ మొదలు కొని కార్యక్రమం ఆద్యంతం వరకు చేస్తున్న ఏర్పాటులను జెసి పరిశీలించారు. వేదిక బ్యాక్ డ్రాప్, పోలీస్ సాయిద దళాల మార్చి ఫాస్ట్ ను స్వాతంత్ర సమర యోధుల సన్మానం తదితర ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. డి ఆర్ డి ఏ, డ్వామా వ్యవసాయం, స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానం, సూక్ష్మ సేద్యం సివిల్ సప్లైస్, జిల్లాలోని తదితర శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే ఛాయా చిత్ర ప్రదర్శనలు, అధికారులకు, విఐపి లకు గ్యాలరీల ఏర్పాటు మంచినీటి వసతి వాహన పార్కింగ్ వంటి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల తాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఆర్డిఓ విశ్వనాథరెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి నాగరాజు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెనుకబడిన సంక్షేమ వసతిగృహ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సమావేశం.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): బుధవారము నంద్యాల జిల్లా సాయిబాబా నగర్ బీసీ కళాశాల వసతి గృహంలో బీసీ వెనుకబడిన సంక్షేమ వసతిగృహ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు.నంద్యాల నూతన జిల్లా అధ్యక్షుడిగా శ్రీ డి. మునిరాజుని బీసీ వెనుకబడిన సంక్షేమ వసతి గృహ సంక్షేమ సంఘం వసతి గృహ హాస్టల్ వార్డెన్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల జనరల్ సెక్రెటరీ పి.శ్రీనివాసులు మరియు నంద్యాల జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం ట్రెజరర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. . ఈ సందర్భంగా బీసీ సంక్షేమ వసతిగృహ అధికారుల సంఘానికి నంద్యాల జిల్లా అధ్యక్షునిగా డి .మునిరాజు,జనరల్ సెక్రెటరీగా షబ్బీర్ హుస్సేన్,, ట్రెజరర్ గా శ్రీ మేరీ సూర్య కుమారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వెనుకబడిన వసతి గృహ అధికారులు వెంకటపతి,, సురేష్, వెంకన్న గౌడ్,, శ్రీనివాస నాయక్ ,,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నేతలే రేపటి భావి తరాలకు ఆదర్శం : సాంబశివరావు




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, పెద్ద అవుటపల్లి గ్రామంలోని, సిడ్నీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మంగళవారం ఉదయం క్యాబినెట్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంగుటూరు మండలం ఎంఈఓ సాంబశివరావు హాజరయ్యారు. ఎంఈఓ ఆధ్వర్యంలో టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో క్లాస్ లీడర్స్, క్లాస్ సెక్రటరీలకు బ్యాడ్జీలు పెట్టి వారిని అభినందించారు. తదనంతరం ఎంఈఓ సాంబశివరావు మాట్లాడుతూ స్కూల్ వాతావరణం చాలా బాగుందని, క్లాసులు కూడా



అందంగాను క్రియేటివ్ గా అలంకరించారని టీచర్స్ ను స్కూల్ సిబ్బందిని అభినందించారు. స్కూల్స్ నందు జరగవలసిన కార్యక్రమాలలో సిడ్నీ స్కూల్ ఎప్పుడు ముందుగానే అన్ని సక్రమంగా వీరు నిర్వర్తిస్తారని తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ అయిన మార్గ రెట్ ఆధ్వర్యంలో అకాడమిక్ అన్ని ఆక్టివిటీస్ క్రమశిక్షణతోను నిబద్ధతతోను జరిపిస్తారని, ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. ప్రతి క్లాస్ నుండి పిల్లలు వచ్చి వారి పాఠశాల గురించి పరిశుభ్రత గురించి విద్య దాని ప్రాముఖ్యత, నాయకత్వం గురించి ఎంతో చక్కగా వివరించారు. తదుసరి క్లాస్ లీడర్స్ అందరూ బ్యాడ్జీలు స్వీకరించారు. ప్రత్యేకంగా కార్యక్రమం లో పాల్గొన్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు స్కూల్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తానని
# పవన్ హామీ ఇచ్చి నేటికీ 666 రోజులు



విజయవాడ,(శుభోదయం న్యూస్): మచిలీపట్నం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నేటి కి 666 రోజులు గడిచిన ప్పటికీ గ్రామీణ వైద్యుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వకపోవడం బాధా కరమ్ గ్రామీణ వైద్యులు కూటమి నాయకుల హామీని నమ్మి ఎన్నికల్లో సహాయ సహకారాలు అందజేయడం జరిగింది గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు ఆర్ఎంపీ పి.ఎం.పి తదితర సంఘాల సభ్యులకు నాయకులకు సభ్యుల కోసం పనిచేయు సంఘ నాయకులకు సభ్యుడి శ్రేయస్కరం కోసం ఐకమత్యంగా అన్ని సంఘాల నాయకులు గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని విజయవాడ జాతీయ ఆర్ ఏం పీ పి ఎం పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు బి ఆర్ ఆంజనేయులు డి వి నాగేశ్వరావు తదితరులు విజయవాడ కార్య లయం నందు ఒక ప్రకటన లో తెలియ చేశారు అంశము 429 జీవో 465 జీవో లను ఆధారంగా ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్య లు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటూ ఆత్మీయ సమావేశం ఆర్ఎంపి పి.ఎం.పి సభ్యులు నాయకులు అందరూ కీ ఇదే మా ఆహ్వానం నిస్వార్ధంగా సభ్యులకు గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం చేయ వలసిందిగా కోరుచున్నాము వాళ్ళు చిన్న మేము పెద్ద అనే తారతమ్యాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా పోరాడిన నాడే గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం అవుతాయి ఐకమత్యం లేక స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు గ్రామీణ వైద్యుల సమస్యలు శాశ్వత పరిష్కారం కాలేదు ఉత్తమ నాయకులు సభ్యుల కొరకు పనిచేయు సంఘాలు పెడరేషన్ నాయకులు గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు ఐకమత్యంగా కలిసి పని చెయ్యవలెను అని ఒక ప్రకటన లో తెలియ చేశారు జాతీయ ఆర్ఎంపి పి ఎం పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు విజయవాడ 9885395466

## మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్
# కొంకుల రాంబాబు జన్మదిన శుభాకాంక్షలు...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):నేడు బద్వేల్ పట్టణ టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ కొంకుల రాంబాబు జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అభిమాన పూర్వకంగా నాకు శుభాకాంక్షలు ఆయన అన్నారు.

## శ్రీశ్రీశ్రీ కోదండరామచంద్ర స్వామి వారి
# నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేల్ మండలం నక్కల గండి హరిజనవాడ గ్రామంలో ఈరోజు శ్రీశ్రీ శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మొదటిరోజు అంగరంగ వైభవంగా జరిగింది గ్రామంలోని ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు విశ్వహిందూ పరిషత్ బద్వేలు వారి సారథ్యంలో ఈ గుడి ప్రాంగణము ఏర్పాటు చేసి గుడిలో అన్ని వసతులు కల్పించి మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎంతో మంది భక్తులు కార్యకర్తలు పాల్గొని మూడు రోజుల పాటు ఈ విగ్రహ ప్రతిష్ట మహొత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మూడవరోజు అనగా 15వ తేదీ శుక్రవారం శ్రీరామచంద్రుల వారి విగ్రహ ప్రతిష్ట రోజున భక్తులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని



ఆర్ఎస్ఎస్ నాయకులు రామకోటి రాజు తెలియజేశారు ఈరోజు గ్రామ ప్రజలకు భక్తులకు శ్రీ పెరుగు వెంకటయ్య ( శ్రీ వెంకటేశ్వర బ్రిక్స్ ఫ్యాక్టరీ నక్కల గండి.) విశ్వహిందూ పరిషత్ నాయకులు టిడిపి నాయకులు విందు భోజనం ఏర్పాటు చేశారు వెంకటయ్య కుటుంబ సభ్యులందరూ పాల్గొని భక్తులకు వడ్డించడం జరిగింది పెరుగు వెంకటయ్య సమాజ సేవలో మానవ సేవలో తన వంతు సహాయం చేసే దానికి ముందు ఉండి నడిపిస్తారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చట్నీ రామకోటి రాజు బిజెపి నాయకులు ఆర్ఎస్ఎస్ హిందు పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుక లో పాల్గొన్న..
# మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ ( శుభోదయం న్యూస్): వరంగల్ పట్టణానికి చెందిన బోయిడి ప్రసాద్ గారి కుమారుడు నిఖిల్ సాయి ,శ్రీయ ల సంగీత్ వేడుక మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని జి.యం. ఆర్.ఎ రే న ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె వి ప్రకాశ్ రావు,కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కదిరి బాలకృష్ణ, సుంకరి అంజనాద్రి,సుంకరి వెంకటాద్రి, వాక సత్యం,జోన్నా భాస్కర్, వాక బాబ్జీ, కదిరి పిచ్చయ్య నాయుడు,సుంకరి రవి, వాక నరసయ్య,కాకినాడ ప్రకాశ్, బోయిడి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఉడుముల వారి పెళ్లిసందడి లో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం కే.అయ్యవారిపల్లి గ్రామంలో ఉడుముల లక్ష్మిరెడ్డి-రాజమ్మ గార్ల కుమారుడు గోవర్ధన్ రెడ్డి వెడ్స్ నాగ అభినయశ్రీ పెళ్ళిసందడిలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈకార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి కల్లూరి రామిరెడ్డి గట్ల విజయభాస్కర్ రెడ్డి, సైకం సుబ్బారెడ్డి, మహంకాళి విజయ్, తాతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చింతలపూడి గురు స్వామి రెడ్డి, కందుల సుబ్బారెడ్డి,తుమ్మా పిచ్చిరెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి ,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, వాకమళ్ల మహేష్ రెడ్డి, కందుల మల్లికార్జున రెడ్డి, ఎర్రం రెడ్డి మల్లికార్జున రెడ్డి, తాతిరెడ్డి మాల్యాద్రి రెడ్డి, తాతిరెడ్డి నరసారెడ్డి, పుట్ట కొండారెడ్డి, కోటపాటి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## నందిపాటి వారి వివాహ వేడుకలలో
# పాల్గొన్న పందిటి, మెడబలిమి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో జరిగిన నందిపాటి అఖిల్ సోదరి వివాహ వేడుకలలో కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పందిటి హరీష్ గారు, డా. ముక్కు కవిత గోశాల చైర్మన్ మెడబలిమి వెంకటరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన హరీష్ గారు నూతన వధూవరులకు స్వయంగా ఆశీస్సులు అందించి, సుఖసంతోషపూర్వక దాంపత్య జీవితం గడపాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. తన సన్నిహిత ధోరణి, ఆత్మీయతతో అందరిని ఆకట్టుకున్న హరీష్ గారు, కుటుంబ సభ్యులు మరియు హాజరైన అతిథులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఈ వేడుకలలో సోమిశెట్టి లక్ష్మినారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, గుబ్బా అఖిల్, పానుగంటి చలపతి, బంధుమిత్రులు, విశిష్ట అతిథులు పాల్గొన్నారు.

## అరేబియన్ మండి జాతర రెస్టారెంట్ ను
## ప్రారంభించిన బోండా ఉమ, గద్దె, చెన్నుపాటి, దారపనేని




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పోతవరం గ్రామస్తులు విజయవాడలోని సిద్ధార్థ నగర్ లో అరేబియన్ మండి జాతర రెస్టారెంట్ 3 ను విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దె మోహన్ రావు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో అరేబియన్ మండి జాతర రెస్టారెంట్లలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మూడో బ్రాంచ్ ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీటీసీ చెనికల మాలకొండయ్య, అండ్ బ్రదర్స్ మానం మల్లికార్జున రావు అండ్ బ్రదర్స్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి ,ఏఎన్ ఎన్ ఆర్ అధినేత నర్రా నారాయణ, వివిఎన్ఆర్ మైన్స్ అండ్ మినరల్స్



అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు, నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ బాబు అండ్ బ్రదర్స్ బొడ్డు సుధాకర్, రవి, చెనికల నాగేశ్వరరావు, రమణాచార్యులు, మాధవరావు, మానం మల్లికార్జునరావు, కిరణ్, రాజా, రత్తయ్య, రంజిత్ మరియు మానవాళి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిల్లి వారి వివాహ మహొత్సవంలో
# పాల్గొన్న ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం రేగిచెట్లపల్లి గ్రామంలో పిల్లి మల్లికార్జున - కుమారి గార్ల కుమార్తె శిరిషరెడ్డి వివాహ మహొత్సవంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈకార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి,గట్ల విజయభాస్కర్ రెడ్డి,తవ్వా విద్యాసాగర్ రెడ్డి,పాలకీటి కోటేశ్వరరావు,పల్నాటి భాస్కర్ రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,ఇల్లూరి హైమావతి,మూల బాబు రెడ్డి, తవ్వ మాలకొండ రెడ్డి, ఇల్లూరి బాబులు రెడ్డి, ఇల్లూరి సుబ్బారెడ్డి, పోలు మోహన్ రెడ్డి,మన్నేపల్లి విజయశేఖర్, సంగటి మహేంద్ర రెడ్డి, వాకమళ్ల మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## పామూరు సర్కిల్ కార్యాలయంలో
## కనిగిరి డీఎస్పీ ఆధ్వర్యంలో క్రైమ్ రివ్యూ సమావేశం



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్, ఐ.పి.యస్., గారి ఆదేశాల మేరకు, కనిగిరి డీఎస్పీ శ్రీ పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ గారు పామూరు సర్కిల్ కార్యాలయంలో సబ్ డివిజన్ క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలతో పెండింగ్ కేసుల పరిష్కారం, నేరాల నివారణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, అలాగే %ఖ×% కేసుల లిక్విడేషన్ పై సమీక్ష నిర్వహించారు. ప్రజల భద్రత కోసం స్పష్టమైన పోలీసింగ్, వేగవంతమైన దర్యాప్తు, నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు.

## అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్
## ఎన్నికైన రియాజ్ ను సన్మానించిన....
## ఉప్పలపాటి హరిబాబు మంట నరసింహారావు




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంకు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా మిమతులైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు మండల సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు మరియు మెంట నర్సింహారావు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రహీముల్లా, ఎంపీటీసీ నాయిబ్ రసూల్, సందాని, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి
## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న....
## జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి నాగరాజు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలంలోని తూర్పు కట్టకింద పల్లి గ్రామంలో జరిగే శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమానికి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జీ వరికూటి నాగరాజు పూజ ప్రతిష్ఠకు హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అనంతరం ఆలయ అర్చకులు సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో వైస్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్ హరిబాబు, కంచర్ల శ్రీనివాసులు, రామిశెట్టి సునీల్, మరియు జనసేన టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నషా ముక్త భారత్ అభియాన్ ప్రోగ్రాం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య శుభోదయం న్యూస్ : ప్రకాశం జిల్లా దోర్నాల మండల గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సావిత్రి గారు అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ పి హబీబ్ ఖాన్ గారు మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం ,గంజాయి, డ్రగ్స్ వలన యువత మీద చాలా ప్రభావం చూపిస్తున్నాయి వీటిని తీసుకోవడం వలన విద్యకు దూరమవ్వటం, ఆరోగ్యాలు చెడిపోవడం, కుటుంబ వ్యవస్థలు నాశనం అవ్వటం, సమాజంలో గౌరవం లేకపోవడం వంటివి జరుగుతున్నాయి. కావున వీటికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అనంతలక్ష్మి, %యాచీవీ% నాగలక్ష్మి, ఆశా వర్కర్స్, లెక్చరర్ ఇన్ ఫిజిక్స్ విజయ్ బాబు గారు, లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్ రమేష్ కుమార్ గారు, లెక్చరర్ ఇన్ మ్యాథ్స్ ఫిలిప్స్ గారు, లెక్చరర్ ఇన్ కెమిస్ట్రీ జయసింహా గారు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేదీ :13.08.2025 న దోర్నాల మండలం లోని చింతల మరియు తుమ్మలబయలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని ప్రస్తుతం ప్రత్తి పంటను సందర్శించి సస్య రక్షణ చెర్యలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో %ఋఋ% పరిపూర్ణ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి రాతి విగ్రహ ప్రతిష్ట
### వైస్ ఏఎంసి చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్ నీరుకట్టు హరిబాబు.



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలంలోని తూర్పుకట్ట కింద పల్లి గ్రామంలో నిర్వహించినటువంటి శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహొత్సవ ఘనంగా నిర్వహించడం జరిగిందని విగ్రహ ప్రతిష్ట కు అదిరత మహారుధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని గ్రామ ప్రజలు ఉదయము ఉపవాసాలతో విగ్రహ ప్రతిష్టకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసపురం ఎంపీటీసీ బోల్ల నరసింహారావు, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, వాయినేని రాఘవ, కంచర్ల శ్రీనివాసులు, కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోవి వారి వివాహ వేడుకలో పాల్గొన్న కనిగిరి
## వ్యవసాయం మార్కెట్ చైర్మన్ యారవ రమ శ్రీనివాసులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో కోవి వెంగయ్య ధర్మపత్ని సుశీల కుమారుడు బాలకృష్ణ వివాహ వేడుకల్లో పాల్గొన్న కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు పెళ్లి కుమారుడు అయిన బాలకృష్ణ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు మన్నం రమణయ్య,మోపాడు రిజర్వాయర్ సూపర్ ఛైర్మన్ చుంచు కొండయ్య,యూనిట్ ఇంచార్జ్ గోల్ల వీరబాబు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వర్షం కారణంగా కూలిన ఇళ్లు



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, ఆగస్ట్ 13 (శుభోదయం న్యూస్) : గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా ఇల్లు కుప్పకూలిన ఘటన మండల కేంద్రంలో నల్లచెరువు నూరుద్దీన్ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన కుటాగుల మాబు కుమారుడు కుటాగుల సుభహాన్ ఇల్లు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో కుప్పకూలింది.సుభహాన్ కు తన చిన్న వయసులోనే తండ్రి చనిపోయాడు.సుభహాన్ బ్రతుకుతిరుగు కోసం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో తన తల్లితో పాటు ఉంటూ ఒక హొటల్లో పని చేస్తూ తన తల్లిని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.సుబహాన్ తన సొంత ఊరైన నల్లచెరువుకు గత రెండు రోజుల క్రితం వచ్చాడు.ఈ క్రమంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సుభహాన్ ఇల్లు కుప్పకూలిపోయింది.ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇల్లు కుప్ప కూడడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని స్థానికులు వాపోయారు. దీంతో సుభహాన్ కు సుమారు రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు.బ్రతుకు తిరుగు కోసం సొంత ఊరుని వదిలి ఇతర జిల్లాలలో హొటల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు వర్షం శాపంగా మారి ఉన్న ఒక్క సొంత ఇల్లు కూలిపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తమలను ఆదుకోవాలని వేడుకున్నారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలి
### యు బి ఐ బ్యాంక్ రీజినల్ అధికారి రమేష్ బాబు



నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి: ఆగస్టు 14 శుభోదయం న్యూస్: రైతులకు సకాలంలో పంట రుణాలు రెన్యువల్ చేసి తిరిగి పంట రుణాలు ఇవ్వాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ అధికారి రమేష్ బాబు అన్నారు బుధవారం మండలంలోని పాలెం గ్రామంలో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని రీజినల్ అధికారులు రమేష్ బాబు రాజేష్ బాబు బ్యాంకులోని సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు సకాలంలో పంట రుణాలు తూచా తప్పకుండా అర్హులైన వారికి వీలైనంత త్వరగా ఇవ్వాలని బ్రాంచ్ మేనేజర్ కు తెలిపారు. బ్రాంచ్ లో ఉన్న కంప్యూటర్ ను బాగు చేయించి కేవైసీ సమస్యలను తొలగించారు. కొద్దిసేపు బ్యాంకు ఖాతాదారులతో అధికారులు బ్యాంకు యొక్క సేవల గురించి పూర్తిగా తెలుసుకున్నారు తెలుసుకొని తృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం బ్యాంక్ మేనేజర్ శ్రావణ్ మాట్లాడుతూ పంట రుణాలతో పాటు అర్హులైన వారికి ఇతర రుణాలను కూడా సకాలంలో ఇస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోధనోపకరణాల మేళను విజయవంతం చేయండి
### బిజినాపల్లి మండల విద్యాధికారి ఎంఈఓ రఘునందన్



నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి ఆగస్టు 14 (శుభోదయం న్యూస్): బిజినపల్లి మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకటి నుండి అయిదు తరగతుల వరకు ఈనెల 20న నిర్వహించే బోధనోపకరణాల మేళాను విజయవంతం చేయడం కోసం ఎంఈఓ మండల విద్యాధికారి రఘునందన్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భధనోపకరణాలు విద్యార్థుల్లో అర్థం చేసుకొని శక్తిని పెంచడంలను పాఠ్యాంశాలను సులభంగా అవగాహన చేసుకోవడంలోనూ కీలకపాత్ర ప్రోత్సహిస్తాయని అన్నారు తర్వాత గదిలో సృజనాత్మక పద్ధతులు ప్రాజెక్టు వర్క్ ప్రాక్టికల్ డెమోలను ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి చురుకుదనం పరిజ్ఞానంతోని వస్తాయని అన్నారు. ఈ మేళాలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎం మోడల్స్ ను ప్రదర్శించిన వారికి పురస్కారాలు అందజేయున్నట్లు తెలియజేశారు.

## బిజినపల్లి మండలం కేంద్రంలో
## హార్ ఘర్ తిరంగా హార్ ఘర్ స్వచ్ఛత కార్యక్రమం



నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం ఆగస్టు 14 (శుభోదయం న్యూస్): బిజినపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలో "హర్ ఘర్ తిరంగా %-% హర్ ఘర్ స్వచ్ఛత" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదట విద్యార్థులు గ్రామంలోని అన్ని కాలనీల్లో స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించే ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధికారి కథలప్ప మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన నివాస పరిసరాలు మరియు పాఠశాల ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరుగా సేకరించి, రోజూ గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనాలకు అందజేయాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతపై పలు ముఖ్య సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, ఏపీవో మల్లికార్జున్, గ్రామపంచాయతీ సిబ్బంది శ్రీశైలం, జశ్వంత్, రాము, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు పొందిన డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్

గూడూరు, శుభోదయం న్యూస్: నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ(ఎన్ డి.సి.ఏ) వారు గూడూరుకు చెందిన ప్రముఖ సామాజిక వేత్త శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్ )కు జాతీయ అవార్డు-2025 ఇవ్వడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ అనేక సామాజిక సేవ కార్యక్రమంలు చేయడంతో అది గుర్తించిన ఎన్.డి.సి.ఏ ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ జాతీయ స్థాయిలో అవార్డు దక్కినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఇచ్చిన ఎన్. డి.సి.ఏ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బింగి నరేంద్ర గౌడ్ గారికి మయూరి శ్యామ్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపేను .. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నేను చేయు సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మడు ఆశీస్సులు నా తల్లదండ్రులు వనమ్మ ,కృష్ణయ్య దీవెనలతో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజాకృష్ణ కళ్యాణ మంటపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

# బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ యాసిన్ కు శుభాకాంక్షల వెల్లువ



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్ ),ఆగస్టు 13: రక్షాబంధన్ మన దేశ సంస్కృతి సాంప్రదాయాలకు, ప్రేమానురాగాలకు ప్రతీక అని ప్రతి ఒక్కరూ సోదర భావాన్ని కలిగి ఉండాలని రక్షాబంధన్ ఉద్దేశమని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ యాసిన్ అన్నారు. కంటోన్మెంటు రెండో వార్డులోని తన నివాసంలో మహిళలు మహమ్మద్ యాసిన్ నీ కలిసి రాఖీ కట్టి తమ సోదరి భావాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మైనార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ యాసిన్ మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషకరమని తెలిపారు.

# దేవస్థాన నిధులు దుర్వినియోగం



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా. లింగపాలెం మండలం.శ్రీ ఆలివెలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం, ధర్మాజిగూడెం గ్రామం ఈ దేవాలయం నిధుల దుర్వినియోగం, హుండీ లెక్కింపు లోపాలు వంటి అంశాలపై ఆలయ కమిటీ సభ్యుల్లో ఒకరు మరియు భక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మదాయ మరియు దేవదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆధ్వర్యంలో విచారణ జరుగుచున్నది.విచారనలో బాగాంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆంధ్ర ప్రదేశ్ వారు కార్యనిర్వాహక అధికారిని నియమించారుదేవస్థాన కార్యనిర్వహణాధికారి ఈవో మరియు ఆలయ భక్తుల సమక్షంలో గత 3 వారాల హుండీ లెక్కింపులో మొత్తం అక్షరాల ఒక లక్ష డ్బేటయ్ రూపాయలు వచాయ్. అలాగే గత శనివారం అన్నదానం విరాళం రూపంలో అక్షరాల నలభై వేల రూపాయలు లభించాయి.మొత్తం అక్షరాల రెండు లక్షల పదివేల రూపాయలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ధర్మాజిగూడెం శాఖలోని దేవస్థాన ఖాతాలో జమ చేశామని దేవాదాయ శాఖ వారు తెలియజేశారు.



# 17వ డివిజన్ వసంతాపురంలో శ్రావణమాస బోనాల సంబరాలు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): గ్రేటర్ వరంగల్ 17 వ డివిజన్ వసంతపురంలో శ్రావణమాసం బోనాలు అంగరంగ వైభవంగా శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా డప్పు చప్పులతో చాలా ఉత్సాహంతో బయలుదేరి గ్రామ గ్రామ దేవత పోచమ్మ వారిని నైవేద్యాలు సమర్పించుకోవడం జరిగింది ఈఉత్సాహంలో గ్రామస్తులు పెద్దలు నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అందరూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని గ్రామస్తులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.

## తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్-శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా మాచవరం మండలంలో బుధవారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజల అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు మాచవరం తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఇటువంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే సమాచారం అందజేయాలని తహసిల్దార్ కోరారు ఇప్పటికే మాచవరం మండలంలోని వేమవరం చాకిరేవు వాగు పులిచింతల ముంపు గ్రామాలను పరిశీలించామన్నారు అలాగే పిల్లుట్ల నాగేశ్వర పురం తండా వద్ద గల పీలేరు వాగు ఉధృతిని పరిశీలించి భారీ గేట్లు ఏర్పాటు చేశామని రెవిన్యూ తో పాటు పోలీస్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు ఎప్పటికప్పుడు సమాచారాన్ని గురజాల ఆర్డీవో జిల్లా కలెక్టర్కు తెలియజేస్తున్నామన్నారు.

# ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారి పేరు బాపట్ల జిల్లాకు పెట్టాలి



చీరాల, (శుభోదయం న్యూస్): చీరాల కేంద్ర జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో వెలగపూడి సచివాలయం నందు నిర్వహించినటువంటి జిల్లాల విభజన మంత్రుల కమిటీ బృందానికి బాపట్ల జిల్లాకు స్వాతంత్ర్య ఉధ్యమంలో జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన చీరాల, పేరాల ఉద్యమ సారధి, స్వతంత్ర్య సమరయోధులు, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారి పేరు బాపట్ల జిల్లాకు పెట్టాలి.చీరాల కేంద్రంగా బాపట్ల జిల్లా ఏర్పాటు చేయాలి,చీరాల జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయలేనియెడల చీరాల, బాపట్ల మధ్యలో ప్రభుత్వ పరిపాలన భవనాలు (కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలు) నిర్మించాలి విజ్ఞప్తి చేశారు.చీరాల కేంద్ర జిల్లా సాధన సమితి కన్వీనర్డాక్టర్ తాడివలస దేవరాజు మరియు పట్టేమ్ మనోహర్ మాట్లాడుతూబాపట్ల జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్నీ నియోజకవర్గాలతో పోల్చితే చారిత్రాత్మకంగా, సంస్కృతి పరంగా చీరాల అన్ని రంగాలలో అర్హత కలిగిన ప్రాంతం. అనగా వ్యాపారం, విద్య, వైద్యం, పర్యాటకం విస్తరణ, బస్సు, రైలు ప్రయాణ అనుసంధానం ఎక్కువగా ఉన్న పట్టణం. పర్చూరు, రేపల్లె, బాపట్ల, వేమురు, అద్దంకి నియోజకవర్గాలకు సమదూరంలో ఉన్న ప్రాంతం. అందుకే బాపట్ల జిల్లాకు చీరాల కేంద్రంగా చేయాలని కోరుతున్నాము. లేదా చీరాల, బాపట్ల పట్టణాల మధ్యలో ప్రభుత్వ పరిపాలనా భవనాలు నిర్మించి రెండు పట్టణాలను జంట నగరాలుగా అభివృద్ధి చేయాలి. ఈ రెండు పట్టణాల మధ్యలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూమి కూడా ఉన్నది. కొత్తగా భూసేకరణ చేయాల్సిన అవసరం కూడా ఉండకపోవచ్చనే అంశాన్ని పరిగణలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాము.గత ప్రభుత్వంలో నూతన జిల్లాలు ఏర్పాటు చేసే సందర్భంలో 'చీరాల జిల్లా కేంద్ర సాధన సమితి' ఆధ్వర్యంలో మేము అనేక ప్రతిపాదనలు చేస్తూ కార్యక్రమాలు నిర్వహించాము. చీరాల జిల్లా కేంద్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజల ద్వారా ప్రభుత్వ పెద్దలు, అధికారులకు వివిధ రకాల ప్రజ కార్యక్రమాల ద్వారా తెలియచేసి ఉన్నాము. కానీ అప్పటి ప్రభుత్వం మా ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోకుండా బాపట్ల కేంద్రంగా నూతన బాపట్ల జిల్లా ఏర్పాటు చేశారు. ఇప్పటికీ ప్రభుత్వ శాశ్వత భవనాలు నిర్మించబడలేదు. ప్రభుత్వ భూమి అనువుగా ఉన్న చీరాల, బాపట్ల మధ్య కాకుండా రేపల్లె, గుంటూరు వైపు ప్రభుత్వ భవనాలు, వైద్య కళాశాల ఏర్పాటు చేసే విధంగా అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రయత్నం చేశారు. అందువల్ల పర్చూరు, చీరాల, అద్దంకి నియోజకవర్గల ప్రజలకు జిల్లా కేంద్రం దూరమైనది.చీరాల జిల్లా కేంద్రంగా ఏర్పాటు సాధ్యం కాకుంటే చీరాల, బాపట్ల మధ్య గల వెధుళ్లపల్లి, ఈపురుపాలెం గ్రామాల మధ్య ఉన్న ప్రభుత్వ భూములు సద్వినియోగం చేసుకుని కలెక్టర్ కార్యాలయం, కలెక్టర్ బంగ్లా, ఎస్పీ కార్యాలయం, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, జిల్లా కోర్టు, జిల్లా జైలు నిర్మించినట్లయితే చీరాల, బాపట్ల జంట నగరాలుగా వేగంగా అభివృద్ధి సాధించి ప్రగతి పదంలో ముందుకు వెళుతుంది తెలిపేరు.

# గీసుకొండ మండల గ్రామ ప్రజలకు వాతావరణం హెచ్చరికలు జారీ చేసిన మండల అధికారులు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):ప్రియమైన గ్రామ/ మండల ప్రజలకు, తెలియజేయునది వాతావరణ శాఖ వారి రిపోర్టు అనుసరించి రాబోవు మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున, దయచేసి ఎవరు బయటికి రాకూడదని తప్పని పరిస్థితి అయితే తప్ప అందరూ జాగ్రత్తగా ఉండాలని కింది సూచనలు పాటించండితెలిపిన వారు గీసుకొండ ఎమ్మార్వో సీఐ మహేందర్1 కుంటలు, వాగులు, చెరువులు, వంతెనలు దాటవద్దు2. విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లకు దగ్గరగా వెళ్లరాదు3.అపరిశుభ్ర నీరు తాగవద్దు మరిగించిన లేదా శుద్ధి చేసిన నీరు మాత్రమే తాగండి.4. పిల్లలను బయటకు వెళ్లనివ్వకండి.5. పశువులను ఎత్తయిన ప్రదేశాలకు తరలించండి.6. మీ ఇళ్ల చుట్టూ నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ మార్గాలు శుభ్రపరచండి.7. అత్యవసర సహాయం కోసం గ్రామపంచాయతీ కార్యాలయం నకు సంప్రదించండి. 8. అవసరమైతే పంచాయతీ భవనం / పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆశ్రయ కేంద్రాలను వినియోగించుకోగలరు. 9. శిధిలమైన గృహాలలో ఉండకండి, మీ మీ బంధువుల ఇండ్లలో కానీ గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన ఆశ్రయ కేంద్రంలో కానీ ఉండగలరు

## జగన్ రెడ్డి శపించడంలో దిట్ట -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):గత నాలుగు దశాబ్దాలుగా పులివెందుల నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని నిర్బంధించి, రాజ్యాంగ వ్యవస్థలను సామ, దాన, దండోపాయాలతో లొంగదీసుకొని నియంతృత్వాన్ని ప్రదర్శించిన జగన్ రెడ్డి శపించడంలో దిట్ట అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.పులివెందుల మరియు ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికలలో ఓటమి తప్పదని గ్రహించిన వైసిపి అధినేత జగన్ రెడ్డి, అసహనంతో చంద్రబాబు నాయుడు ని కనీస మర్యాద కూడా ఇవ్వకుండా వ్యక్తిగతంగా దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.గత వైసిపి పాలనా కాలంలో జరిగిన ప్రతీ ఎన్నికలలో భర్త పేరు తెలియని భార్యతో, తండ్రి పేరు తెలియని కొడుకుతో టూరిస్ట్ బస్సుల్లో తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించిన దొంగ చరిత్ర జగన్ రెడ్డి బృందానిదే అని ఆరోపించారు.దొంగ ఓట్లు.. ప్రజాస్వామ్యం గురించి చెప్తున్న జగన్ కి, తాను గతంలో నెలకొల్పిన కొత్త సంప్రదాయం గురించి ఒకసారి గుర్తు చేసుకుంటే మంచిది అని హితవు పలికారు.ప్రజాస్వామ్యాన్ని పీక్కు తిన్న రాబందు జగన్ రెడ్డి అని, షిక్కటి చిరునవ్వుతో చిలుక పలుకులు పలుకుతున్న జగన్ రెడ్డీ! ఒక్కసారి 2020-23 మధ్య కాలంలో నువ్వు చేయించిన అరాచకాలు చూసుకో అని హెచ్చరించారు.తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన ఐదేళ్ల పాటు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన జగన్ రెడ్డి... ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నాడని, ఎన్నికల్లో పోటీ చేయనివ్వకుండా అవతలి పక్షం వాళ్ళ చేతుల్లోంచి నామినేషన్ పత్రాలు లాక్కుని చించేసిన అరాచక రాజ్యానికి ప్రతినిధి నువ్వే కదా జగన్ రెడ్డీ ? తురకా కిషోర్ దౌర్జన్యం చూసే కదా అతగాడికి జగన్ మున్సిపల్ చైర్మన్ పదవిని ఇచ్చాడని గుర్తు చేశారు.పులివెందుల మరియు ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఉపఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజాస్వామ్యయుతంగా ప్రజలు నిర్భయంగా ఓట్లు వేసుకునేలా పటిష్ఠమైన చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, గాలి చలపతి నాయుడు, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్లు అందజేత...




పాపన్నపేట ఆగస్టు13 శుభోదయం న్యూస్ (మల్లొడ్డికృష్ణ )ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మండలానికి చెందిన ఎనిమిది ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.బుధవారం ఠాణాలో ఎనిమిది మందికి ఫోన్లు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

# ప్రమాదకరంగా శ్రీకాళహస్తి - పల్లాం ఆర్ అండ్ బి రోడ్డు గాలిలో కలిసిపోతున్న ద్విచక్ర దారుల ప్రాణాలు



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): శ్రీకాళహస్తి నుండి ముచ్చువోలు మీదుగా పల్లాం వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు ప్రమాదకరంగా ఉన్నది. ఇందువలన పలు ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. ద్విచక్ర వాహనదారుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. వివరాల్లోకెళితే గత వైయస్సార్సీపి ప్రభుత్వంలో శ్రీకాళహస్తి-పల్లాం రోడ్డును విస్తరణ చేసి రోడ్డులోని గుంతలకు మరమ్మత్తులు, కంకర కలిపిన తారుతో ప్యాచ్ వర్క్ చేసారు. కొత్త కల్వర్టులు నిర్మించారు.అయితే కొంత భాగం మిగిలి ఉన్నప్పటికీ కొత్తగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంతకాలం ఈ రోడ్డు విస్తరణ, కల్వర్టులు పనులు ఆగిపోయాయి. తర్వాత నామాత్రంగా కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడం జరిగింది. ఇందులో ప్రధానంగా పదుల సంఖ్యలో మలుపులు ఉన్నప్పటికీ ఎక్కడ కూడా సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు,స్కూల్ జోనల్లో స్పీడ్ బ్రేకర్లు వెయ్యలేదు. అక్కుర్తి, ముద్దుమూడి,ముచ్చువోలు గ్రామాల సమీపంలో ఈ తారు రోడ్డు పూర్తిగా మరమ్మతుకు గురై కొన్ని ప్రదేశాలలో భూమి లోపలకు కృంగి ఉన్నది. ఇది తెలియని ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు జరిగి అక్కడికక్కడే ప్రాణాలు విడిచి పెడుతున్నారు. ఈ ప్రమాదాలు తరచూ జరుగుతున్నప్పటికీ ఆర్ అండ్ బి నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారు. కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్డు మరమ్మత్తు పనులు చేశారని పరిసర ప్రాంత గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ , నాయకులు చొరవ తీసుకొని నాసిరకంగా రోడ్డు నిర్మాణం చేపట్టిన వారిపై, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులపైన కఠిన చర్యలు తీసుకుని రోడ్డు బాగు చేసి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా కృష్ణాజిల్లా జంప్ రోప్ క్రీడా జట్ల ఎంపికలు



కొండపల్లి, ఆగస్ట్ 1ఈ (శుభోదయం న్యూస్)కొండపల్లి లోని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో కృష్ణాజిల్లా జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఘనంగా జిల్లా అండ్ 12 14 బాలబాలికల జట్ల ఎంపికలు నిర్వహించినట్లు జిల్లా కార్యదర్శి జి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జంప్ రోప్ అంటే కేవలం అదేదో తాడు ఆట మాత్రమే అని చులకనగా చూస్తే పొరపాడినట్లేనని ఈ క్రీడా ఒలంపిక్స్ లో కూడా ఉందని.. క్రమం తప్పకుండా రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి పోటీలు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఈ ఎంపికలకు జిల్లా అనుమానం నుండి వచ్చిన విద్యార్థులలో ఉత్తమ ప్రథమ ఘనపరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు నెల్లూరు జిల్లా కావలిలో జరగబోయే ఆరవ రాష్ట్రస్థాయి జంపు రోపు పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపికల కార్యక్రమంలో కొండపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటనారాయణ, పాఠశాల చైర్మన్ సిహెచ్ రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు జి జానకిరామరాజు, గోగులముడి విజయ్ కుమార్, దీపా లు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...




పాపన్నపేట ఆగస్టు 13 శుభోదయం న్యూస్ (మల్లొడ్డి కృష్ణ): యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.నశాముక్తలో భాగంగా జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం మత్తుపదార్థాల నిర్మూలనపై పాపన్నపేట జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు చెడు వ్యవసనాల వైపు వెళ్లొద్దన్నారు.డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు కనిపిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు సంతోష్, పోలీసు సిబ్బంది బస్వరాజు, ప్రవీణ్, తదితరులున్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి




**మెదక్ ఆగస్టు 13 శుభోదయం న్యూస్ (మల్లొడ్డికృష్ణ): 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వముమెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం సూచించింది.పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వేడుకల కార్యక్రమములో జాతీయ పతాక ఆవిష్కరణ, గౌరవ వందనం, సాంస్కృతిక ప్రదర్శనలు, విశిష్ట సేవలకుగాను అధికారులకు మరియు ప్రజలకు పురస్కార ప్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.**

## బాలికల పాఠశాలలో
## టీఎంఎల్ మేళాను చక్కగా నిర్వహించిన ఉపాధ్యాయులు



రామాయంపేట (భోదయం న్యూస్) ఆగస్టు 13:-మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు బోధనోపకరణాల టీఎంఎల్ మేళాను ఉపాధ్యాయులు చాలా చక్కగా నిర్వహించారని మండల ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల పాఠశాలలో టీఎల్ఎం మేళాలో విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉపయుక్తమైన ఉత్తమమైన ఆకర్షణీయమైన ఆర్థిక బార రహిత బోధనోపకరణాలను తయారుచేసి ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ టీఎల్ఎం మేళాను స్థానిక మండల తహసిల్దార్ రజనీకుమారి సందర్శించి ఉపాధ్యాయులు చేసినటువంటి బోధనోపకరణాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందన్నారు.మండల స్థాయిలో ఉత్తమమైన ప్రదర్శనలు ఎంపిక చేయడం జరిగిందని,ఈ మేళాలో ప్రదర్శించిన పది ప్రదర్శనలను జిల్లా స్థాయి అధికారులకు పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురిసే అవకాశం
## ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి
### మండల తహసిల్దార్ రజనీకుమారి



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 13:- తెలంగాణలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు రానున్న 24 గంటల్లో కురుస్తాయని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా రామాయంపేట మండల తహసిల్దార్ రజనీకుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే మూడు రోజులు కీలకంగా మారనునందున అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.ఎక్కడా ప్రాణ,ఆస్తి నష్టం జరకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యుత్ అంతరాయం ఏర్పడితే తక్షణం పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.మండల వైద్యాధికారులు అత్యవసర సమయాల్లో ప్రజలకు మందులు పంపిణి చేసే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.నీరు ఎక్కువగా ప్రవహించే ప్రాంతాలకు ప్రజలను వెళ్లనీయకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.చెరువులు,కుంటల్లోకి అధికంగా నీరు ఉండి అలుగు పారుతున్న సందర్భంలో నీటి పారుదల శాఖ అధికారులు ప్రజలు ఆ ప్రాంతాల్లోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని చెరువులు, కుంటలు కట్టలు తెగే ప్రమాదం ఉన్నందున ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.మా శాఖకు సంబంధం లేదని అనుకోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.శిధిలావస్థకు చేరిన ఇండ్లలో పూరి గుడిసెల్లో నివాసముంటున్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,అత్యవసరమైతేనే బయటకు రావాలని లేనియెడల రాకూడదని పేర్కొన్నారు.అత్యవసరమైతే రెవెన్యూ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని తక్షణమే తాము చర్యలు తీసుకుంటామని తెలియపరచారు.

## పాడే వారి రిసెప్షన్
## వేడుకలలో పాల్గొన్న బోయళ్ళ నారాయణరెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): చంద్రశేఖరపురం పట్టణానికి చెందిన పాడే నారాయణ కుమారుడు భరత్ వివాహ రిసెప్షన్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం నకు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బోయల్ల నారాయణరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్ నాయుడు, ఐటిసి అధినేత పోకల మాలకొండయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, గుడిపాటి రామారావు, వరికూటి హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో విగ్రహాల ప్రతిష్టకు పోలీసు వారు
## అనుమతులు తప్పనిసరి ఎస్సై శివశంకర్ రావు




వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం తిరుపతి జిల్లా డక్కిలి మండలం పరిధిలోని గ్రామాలలో రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులతో డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకరరావు వినాయక చవితి కమిటీ సభ్యులతోనూ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ శివశంకరరావు కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ముఖ్యంగా పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి గొడవలకు అల్లర్లకు తావు లేకుండా నిమజ్జనం కార్యక్రమం చేసుకోవాలని, డీజే సౌండ్ బాక్సులు ఏర్పాటు చేయరాదని పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలు కాకుండా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, మరియు నిబంధనలను ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాలకు ఆర్థిక సహాయం!

ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి , భాగ్యమ్మ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు!



ఆమడగూరు, శుభోదయం న్యూస్ : మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాల నిర్మాణాల కోసం కర్ణాటక రాష్ట్రంలోని చిక్బల్లాపూర్ జిల్లా , చిలగట్టు తాలూకా , సాల మేకులపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి , భాగ్యమ్మ దంపతులు బుధవారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథుల గృహాలకు ఒక అదనపు గది నిర్మాణానికి అయ్యే ఖర్చు ఏడు లక్షలా యాభై వేల రూపాయలు విరాళం కు గానూ బుధవారం ఆలయా ధర్మ కర్త పోట్టా పురుషోత్తం రెడ్డి అలయ సభ్యులకు గదుల నిర్మాణానికి తక్షణ సహాయంగా రెండు లక్షల రూపాయలు ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి , భాగ్యమ్మ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహానికి న్యాయవాది పాపిరెడ్డి, భాగ్యమ్మ దంపతులు విరాళం అంద చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి కి శ్రీ చౌడేశ్వరి అమ్మవారు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ అలాగే న్యాయవాది పాపిరెడ్డి, భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాపిరెడ్డి భాగ్యమ్మ దంపతులకు చౌడేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి!



శుభోదయం న్యూస్: మండల పరిధిలోని నిలువరాతి పల్లి సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. పోలీసులు , స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఓడి చెరువు నుండి మొలకలచెరువు టమాట మార్కెట్ కు బొలెరో వాహనంలో కూలీలు వెళ్తుండగా తమిళనాడు నుండి కియో కంపెనీకి చెందిన కంటైనర్ ఢీకొట్టడంతో ఓడి చెరువుకు దేవదాస్( 40 )మృతి చెందారు. బొలెరో వాహనంలో టమాట మార్కెట్ కు ప్రతిరోజు కూలీలు తమ జీవనోపాధి కోసం వెళ్తుంటారు. అందులో భాగంగా బుధవారం కూడా ఓడి చెరువు నుంచి బొలెరో వాహనంలో 12 మంది కూలీలు వెళుతుండగా నిలువ రాతిపల్లి సమీపంలో బొలెరో వాహనాన్ని కంటైనర్ ఢీకొట్టడంతో బొలెరో వాహంలో ప్రయాణిస్తున్న 12 మంది కూలీలు స్వల్పంగా గాయపడ్డారు. ఓడి చెరువు చెందిన దేవదాస్ తీవ్ర గాయాలు కావడంతో కదిరి ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ప్రదీప్ రాజు , సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు తెలిపారు.

## మండ్ల వారి వివాహ వేడుకలలో
## పాల్గొన్న ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్)పామూరు పట్టణానికి చెందిన మండ్ల నరేష్ వివాహ వేడుకలు బుధవారం అనిల్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్నిమెర్ల టిడిపి నాయకులు బొమ్మన శ్రీనివాసులు, పుప్పాల రామ్మూర్తి, మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ లో కొత్త రేషన్ కార్డులు
## పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 13:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు లేని నిరుపేదలకు,కొత్తగా పెళ్లయిన వారికి,పుట్టిన పిల్లల పేర్లతో సహా లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు కాంగ్రెస్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గత పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వారందరికీ ఈ సదుపాయం లభించడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కి,ముఖ్యమంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి సిద్ధిరాములు,గ్రామ అధ్యక్షులు గడ్డం సురేష్,గ్రామ యూత్ అధ్యక్షులు మామిడి సతీష్,మంద నర్సింలు,డీలర్ బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలను
## పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా:గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బాపట్ల మండలం కంకటపాలెం, జమ్ములపాలెం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,ప్రాథమిక వ్యవసాయం సహకార సొసైటీ చైర్మన్ నక్కల వీర రాఘవయ్య మరియు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు
## అలవాటు పడొద్దు జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 13 :పాలమూరు /నాశ ముక్త్ భారత్ అభియాన్" 5వ వార్షికోత్సవం సందర్భంగా, జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల వినియోగం నిర్మూలనకు సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జిల్లా ఎస్పీ డి. జానకి, మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, ధర్మాపూర్ నందు విద్యార్థులు, సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజం మాదక ద్రవ్యాల ముప్పు నుండి రక్షించాలంటే కుటుంబం, విద్యాసంస్థలు, పోలీస్ శాఖ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది, సురక్ష పోలీసు కళాబృందం, షీ టీం మరియు మానవ అక్రమ రవాణా నిరోధక బృందాల సభ్యులు పాల్గొన్నారు మరియు అదనపు ఎస్పీఎన్.బి.రత్నం ఏఆర్.అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పిరమణా ఏఆర్డి.ఎస్.పి రెడ్డి, శ్రీనివాసులు,ఏవో రుక్మిణి భాయి,ఆర్ ఐ లు కృష్ణయ్య, నగేష్, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, డిపిఓ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చర్లపాలెంలో ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణం
## అనుమండ్ల మాధవరెడ
## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

చర్లపాలెం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి అనుమాండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. గత కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని కొత్తగా నిర్మించేందుకు అవసరమైన మొత్తాన్ని ట్రస్ట్ భరిస్తుందని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమండ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన ఆయన, ముత్యాలమ్మ గుడి నిర్మాణం త్వరలో ప్రారంబించి గ్రామస్తుల ఆశయాన్ని నెరవేర్చడమే మా లక్ష్యం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు, గ్రామ ప్రజల ఏకతతో ఈ పనులు వేగంగా పూర్తి చేసి వచ్చే ఏడాది బోనాల పండుగకు ముందే గుడి నిర్మాణం పూర్తి చేసి, కొత్త గుడికి భక్తులు దర్శనానికి సిద్ధం కావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు.ఈ వార్త తెలిసిన వెంటనే పెద్దలు, మహిళలు, యువతీ,యువకులు తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బోనాల సందర్భంగా తల్లిని దర్శించుకున్న భక్తులు మాట్లాడుతూ మా బాల్యం నుండి ఉన్న కల ఇప్పుడు నెరవేరబోతోంది. మా తరాలవారు కొత్త గుడిలో తల్లిని దర్శించుకునే రోజు దగ్గరలోనే ఉంది అని తెలిపారు.ముత్యాలమ్మ గుడి కేవలం ఆరాధన స్థలం మాత్రమే కాదు, గ్రామ ఏకతకు ప్రతీక,పునర్నిర్మాణం పూర్తయిన రోజు చెర్లపాలెం చరిత్రలో బంగారు అక్షరాల్లో నిలిచిపోనుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను నిర్మూలించుటలో
## విద్యార్థులు క్రియాశీలక పాత్ర వహించాలి
### జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ.

దేవరుప్పుల మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవాన్ని కళాశాల నందు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరి జితేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో సమావేశం నిర్వహించి జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో, విద్యార్థులచే మాదకద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేపించారు.ఈ సమావేశంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల విషయములో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి. తమ చుట్టూ ప్రక్కల వారు ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిసినచో పోలీసులకు సమాచారం ఇచ్చి వారి భవిష్యత్తును కాపాడిన వారు అవుతారని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగ అరుణాకర్,మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.రాధిక చైతన్య, హరిత కుమారి, రెహమున్నీసా, సాలెహభాను, నరేష్,సైదులు, అనురాధ, వెంకటేశ్వర్లు, రవీందర్,శ్రీకాంత్ ఉదయ్ కుమార్, రాపోలు శ్రీనివాస్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా లో వరుసగా
## కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### - విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోని ముట్టుకోవద్దు
### - ఉదృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల దగ్గరికి వెళ్లరాదు
### సీనియర్ కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్

ఆయా గ్రామాలలో రోజుల నుండి ఎడతెరిపి లేకుండా పలుచోట్ల భారీ వర్షం కురుస్తుంది అని గ్రామల్లో మోస్తరు వర్షపాతం నమోదైంది రాబోయే 72 గంటల్లో భారీ నుండి అతిబల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేశాయి.వర్షం కారణంగా కొన్నిచోట్ల రహదారులపై నీరు నిల్వ ఉండగా, వాహనదారులు చూసి వాహనాలను నడపాలని వరుసగా వర్షాలు కురవడంతో రోడ్లు మెత్తపడి ఉంటాయని ప్రజలకు రోడ్డుపై నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి వాహనాలు స్పీడ్ అయ్యే ప్రమాదకరం దృష్ట్యా పరిమితి వేగంతో నడపాలి వాతావరణ శాఖ అంచనా ప్రకారం, వచ్చే కొన్ని గంటల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కొనసాగే అవకాశం ఉందని అన్నారు. తేమగల గాలుల ప్రభావంతో పాత ఇండ్లు, కరెంట్ తీగలు,రేకుల షెడ్ల వద్ద అప్రమత్తంగా ఉండలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు సూచనలు చేశారు.

## కేసముద్రంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం..
### 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

మహబూబాబాద్ ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమములో భాగంగా భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నుండి స్వామి వివేకానంద విగ్రహం వర కు 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ భారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమ అనంతరం మండల మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని. జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన వలన యువతకు విద్యార్థులకు దేశంపై భక్తి భావన కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు మాట్లాడుతూకులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని . కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని పేర్కొన్నారు.స్వాతంత్ర స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఇంట త్రివర్ణ పతాకాన్ని ఆగస్టు 15వ తేదీన ఎగురవేయాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టడం స్వాతంత్ర దినోత్సవ ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచిందని అన్నారు. గడిచిన 78 ఏళ్లుగా అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ భారతదేశం ఎంతో ఘనసీయమైన అభివఅద్ధిని సాధించిందని ఇదే ఒరవడితో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, ,జిల్లా

